Sweken
WE ARE HIRING !!
POWER BI SPECIALIST
DATA ANALYST
INTERESTED CANDITATES
PLEASE SEND YOUR RESUME TO
MAIL: careers@sweken.com
PH: 9100986585

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం, పాలకొండ పట్టణాలకు విలేఖరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్: 7013785256, 9959867303

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 133 విశాఖపట్నం, 5 మార్చి 2025 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో

# కూటమిదే హవా

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల నుంచి ఆలపాటి విజయభేరి
ఉభయ గోదావరి జిల్లాల నుంచి పేరాబత్తుల గెలుపు




**అమరావతి, (విశాఖ సమాచారమ్):-** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి హవా చాటింది. పోటీ చేసిన రెండు స్థానాల్లో విజయం సాధించింది.

(మిగతా 2లో)

## పులి పిల్లలతో సరదాగా..



**అహ్మదాబాద్, (విశాఖ సమాచారమ్):-** గుజరాత్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ రిలయన్స్ నిర్వహిస్తున్న వన్యప్రాణుల పునరావాసం, సంరక్షణ కేంద్రమైన వంతారాను మంగళవారం ప్రారంభించారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ కుటుంబ సమేతంగా మోదీకి స్వాగతం పలికారు. అనంతరం అనంత్ అంబానీతో కలిసి ప్రధాని మోదీ వంతారా మొత్తం కలియదిరిగారు. వన్యప్రాణి సంరక్షణ కేంద్రంలో పునరావాసం పొందుతున్న వివిధ రకాల జంతువులతో ప్రధాని సరదాగా గడిపారు. పులి, సింహం పిల్లలతో కాసేపు ఆడుకున్నారు. సింహాల పిల్లలకు, జిరాఫీలకు ఆహారం

(మిగతా 2లో)

## గంజాయి కేసుల్లో పట్టుబడితే

# సంక్షేమ పథకాలు కట్




### ఏపీ ప్రభుత్వం నిర్ణయం

**అమరావతి, (విశాఖ సమాచారమ్):-** ఇప్పటికే ఈగల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి, మత్తుపదార్థాల కట్టడికి చర్యలు తీసుకొంటున్న ప్రభుత్వం తాజాగా కీలక ముందడుగు వేసింది. రాష్ట్రంలో గంజాయి సరఫరా కేసుల్లో పట్టుబడే వ్యక్తుల కుటుంబాలకు సంక్షేమ పథకాలు తొలగించేందుకు నిర్ణయించింది. గత వైసీపీ ప్రభుత్వంలో సుమారు 1800మంది, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో 2500మంది వరకూ గంజాయి కేసుల్లో పట్టుబడ్డారు. సాగు చేస్తూ, సరఫరా చేస్తూ, విక్రయిస్తూ పట్టుబడిన వారిలో మన రాష్ట్రానికి చెందిన వారి ఆధార్ కార్డులు సేకరించి ఆయా వ్యక్తుల కుటుంబ సభ్యులకు ఏ ఒక్క సంక్షేమ పథకం ఇవ్వరాదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆఖరికి వృద్ధులకు

(మిగతా 2లో)

# ఔషధ ధరల పెంపు రాష్ట్రాల వైఫల్యమే



### సుప్రీంకోర్టు ఆగ్రహం

**ఢిల్లీ, (విశాఖ సమాచారమ్):-** రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం కారణంగా ఔషధాల ధరలు సామాన్యులకు అందుబాటులో లేవని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. అందుబాటు ధరల్లో వైద్య సంరక్షణ, సదుపాయాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే ప్రైవేటు ఆస్పత్రులకు ప్రోత్సాహకంగా మారిందని

(మిగతా 2లో)

# గ్రామ, వార్డు సచివాలయాల సర్వే వేగవంతం

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువుగా అందించేందుకు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా నిర్వహిస్తున్న వివిధ రకాల సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గ్రామ మరియు వార్డు సచివాలయాల కీలక కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధ్యక్షతన

(మిగతా 2లో)

## రుషికొండ బీచ్ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** రుషికొండ బీచ్ పరిశుభ్రతపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. రుషికొండ బీచ్‌కు బ్లూఫాగ్ హోదా కొనసాగేలా చర్యలు వేగవంతం చేసింది. బీచ్‌పై అభ్యంతరాలు వచ్చిన అంశాలపై దిద్దుబాటు చర్యలు చేపట్టింది. రుషికొండ బీచ్ వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. బీచ్ పరిశుభ్రతపై పర్యాటకులకు అవగాహన కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించింది. బీచ్‌కు బ్లూఫాగ్ గుర్తింపు రద్దుకు బాధ్యులుగా ఇద్దరు అధికారులపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. విశాఖ జిల్లా పర్యటక శాఖ అధికారి జ్ఞానవేణిని బదిలీ చేసిన ప్రభుత్వం.. తక్షణమే రిలీవ్ కావాలని ఆదేశించింది. ఆమె స్థానంలో జి.దాసును నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

## ప్రైవేటు బస్సుల ఇష్టారాజ్యం.. ఆర్టీసీ అధికారుల చోద్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ఆర్టీసీ ఆదాయానికి 'ప్రైవేటు' సంస్థలు గండికొడుతున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా ఉండడంతో దందా కొనసాగుతూనే ఉంది. విశాఖ నగరంలోని ద్వారకా బస్‌స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులను పిలిచి మరీ ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల్లోకి ఎక్కించుకుంటున్నా.. ఆర్టీసీ అధికారులు స్పందించడం లేదు. నిబంధనల మేరకు ఆర్టీసీ కాంప్లెక్స్, బస్ స్టేషన్, బస్ స్టాపునకు 250 మీటర్లలోపు ప్రైవేటు వాహనాలు నిలపరాదు. అయినా సరే రోజూ రాత్రి 7 గంటల నుంచి ప్రైవేటు బస్సులను ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం సమీపంలోనే నిలిపి ప్రయాణికులను తమ వైపునకు తిప్పుకొంటున్నారు. ఆయా బస్సుల యాజమాన్యాలు ఏకమై.. ఆర్టీసీ అధికారుల ప్రణాళికలకు దీటుగా పథక రచన చేస్తున్నారు. రాజమహేంద్రవరం, విజయవాడ, హైదరాబాద్, కర్నూలు, కడప.. ఇలా అన్ని ప్రాంతాలకు బస్సులు ఏర్పాటు చేస్తున్నారు.

రోజూ రాత్రి పూట ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా బస్సులు నిలుపుతుండగా, ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీకాకుళం, టెక్కలి, పలాస, చాపర, రాయగడ ఇలా అన్ని ప్రాంతాలకు వెళ్లే ప్రైవేటు బస్సుల్ని 222 తగరపువలస బస్ స్టాపునకు సమీపంలోనే నిలిపి ప్రయాణికులను తీసుకెళ్తున్నారు. ప్రతి బస్సుకు బోర్డు పెట్టి మరీ ప్రయాణికులను ఎక్కించుకుంటున్నా. అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా స్పందించి.. ప్రైవేటు దందాకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

(మిగతా 2లో)

## రక్షణ బడ్జెట్‌ను భారీగా పెంచనున్న చైనా



**ఇంటర్నెట్ డెస్క్:** చైనా తన రక్షణ బడ్జెట్‌ను భారీగా పెంచే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చింది. గతేడాది 232 బిలియన్ డాలర్ల మేర రక్షణ బడ్జెట్‌ను ప్రకటించిన డ్రాగన్ ఈ సారి దీన్ని మరింత పెంచేందుకు సిద్ధమైంది. శక్తిసామర్థ్యాల ద్వారానే శాంతి, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవచ్చని చైనా అభిప్రాయపడింది. ప్రధాని లీ కియాంగ్ ప్రధాన బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న వేళ రక్షణ బడ్జెట్ పెంపు సమాచారం బయటకు వచ్చింది.

చైనా తన సైనిక సామర్థ్యాలను బలోపేతం చేసే పనిలో నిమగ్నమైంది. ఎయిర్‌క్రాఫ్టుల తయారీ, అత్యాధునిక సాంకేతిక కలిగిన యుద్ధ నౌకల నిర్మాణంతో సాయుధ దళాలను ఆధునీకరించే పనిలో పడింది. ఇందుకోసం ఏటా భారీగా ఖర్చు పెడుతోంది.

(మిగతా 2లో)

## 'ఐపీఎల్'కు విశాఖ స్టేడియం రెడీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** వైజాగ్ లోని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, విశాఖపట్నం జిల్లా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ-వీడీసీఏ) స్టేడియంలో అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మంగళవారం పరిశీలించారు. ఈ మేరకు ఎంపీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈనెల 24, 30వ తేదీల్లో వైజాగ్ ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో జరగబోయే ఐపీఎల్ క్రికెట్ మ్యాచులకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. గ్రౌండ్ కెపాసిటీ మినహాయిస్తే అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ క్రికెట్ స్టేడియం తర్వాత అంతర్జాతీయ స్థాయిలో వైజాగ్ క్రికెట్ స్టేడియం తయారు కానున్నట్లు తెలిపారు. గ్యాలరీలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్పొరేట్ బ్యాక్సులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఐపీఎల్ మ్యాచ్ జరగబోయే సమయాన్ని గ్రౌండ్ కార్పొరేట్ స్టైల్ లో సరికొత్త రూపులో క్రికెట్ అభిమానులకు కనిపిస్తుందని సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ వైస్ ప్రెసిడెంట్ వెంకటరామ ప్రశాంత్, కోశాధికారి దండుమూడి శ్రీనివాస్ , కౌన్సిలర్ దంతు గౌరు విష్ణుతేజ్ లతో పాటు వైజాగ్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఓట్ల తొలగింపుపై విచారణకు 'సిట్'

### ఏపీ ప్రభుత్వం నిర్ణయం




**బాపట్ల, (విశాఖ సమాచారమ్):-** గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వైసీపీ ప్రభుత్వం వ్యతిరేఖ ఓట్లను అక్రమంగా తొలగించారన్న ఫిర్యాదుతో ప్రస్తుత కూటమి ప్రభుత్వం విచారణకు సిట్‌ను నియమించింది. ఈ మేరకు ప్రకాశం జిల్లా ఎస్పీ ఆర్. దామోదర్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ సీఎస్ కె విజయానంద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బృందంలో గుంటూరు పశ్చిమ సబ్ డివిజన్ డీఎస్పీ అరవింద్ తోపాటు మరో అధికారి సభ్యులుగా నియమించుకుని వెసులుబాటు

(మిగతా 2లో)

# ఉద్యోగులకు నైపుణ్య శిక్షణ

- వర్సిటీ ప్రతిష్టను పరిరక్షించాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉంది
- అత్యుత్తమ విధానాలను అమలు చేద్దాం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ఆంధ్ర విశ్వవిద్యాలయం బోధ నేతర సిబ్బందికి విభిన్న విభాగాలు, అంశాలపై విస్తృత అవగాహన కల్పించే విధంగా ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహిస్తానని వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్ అన్నారు. మంగళవారం ఉదయం అకడమిక్ సినేట్ మందిరంలో వర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, డిప్యూటీ రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ లు, సూపరింటెంట్ లు తదితర విభాగ అధిపతులతో ఆయన సమావేశం అయ్యారు. పరిపాలన విభాగాలలో పని చేస్తున్న సిబ్బంది, వారి విధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ వర్సిటీ ప్రతిష్టను పరిరక్షిస్తూ, మరింత పెంపొందించే దిశగా ప్రతి ఉద్యోగి పని చేయాలని సూచించారు. అత్యుత్తమమైన విధానాలను విశ్వవిద్యాలయంలో అమలు చేయడం జరుగుతుందన్నారు. వీటిని ఇతరులు అనుసరించే విధంగా ఇక్కడ ఉద్యోగుల పని తీరు ఉండాలని సూచించారు. త్వరలో శతాబ్ది ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో మరింత వేగంతో పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రతి ఉద్యోగి, తమ వంతు సహకారం కృషి అందిస్తేనే ఈ ఉత్సవాలు విజయవంతం అవుతాయని స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగి దీనిలో భాగం కావాలని చెప్పారు. త్వరలో

(మిగతా 2లో)

# మచిలీపట్టణంలో అక్రమణల పీడ వదిలిస్తున్న అధికారులు

## మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ బాలాజీ, కమిషనర్ బాపిరాజు లను అభినందిస్తున్న ప్రజలు



మచిలీపట్టణం, (ఆర్ఎన్ఐ):- కృష్ణా జిల్లా కేంద్రం ముఖ్యపట్టణం మచిలీపట్టణంలో కొన్నిరోజులుగా నగరపాలక సంస్థ చేపట్టిన ఆక్రమణలు తొలగింపుతో నగరము విశాలంగా కన్పిస్తోంది. మున్సిపల్ కార్యాలయం ప్రక్కరోడ్డు, నవకళ సెంటర్ నుండి రామనాయుడు పేటకు వెళ్లే రోడ్ పై అక్రమణలు తొలిగించటంతో బయటపడిన డ్రైనేజిలు బయటపడ్డాయి. ఈతరం ప్రజలకు అక్కడ డ్రైనెజీలు ఉన్నట్లు కూడా తెలియదు. అంతగా ఏళ్లతరబడి వాటిపై పక్కా కట్టడాలు నిర్మించి, మరీ కొన్ని అద్దెలకు ఇచ్చి వేలల్లో అద్దె వసూలు చేస్తున్నారని తెలుస్తోంది.వీటివలన మురుగు కాలువలు మరుగున పడిపోయాయి.ఫలితంగా పూడికలు తొలగించే అవకాశాలు లేక వాటిపై అక్రమణలతో పూడిపోవటంతో చిన్నపాటి వర్షానికి కూడా రోడ్లపై వర్షపునీరు, డ్రైనేజిలు పొంగి ప్రవహించి తీవ్ర ఇబ్బందులు కలుగచేయటం మామూలయిపాయింది.ఇప్పుడు వర్షపు నీరు లాగేస్తుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కాగా రోడ్లు వేడల్పు పేరుతొ దశాబ్దం క్రితం పక్కా దుకాణాలకు లక్షల్లో ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రోడ్లను వెడల్పు చేస్తే వారసత్వంగా పక్కా వ్యాపారం చేసే వారు కోట్లు రోడ్లు వెడల్పుతో కోల్పోయి, వారి వ్యాపారాలు పోగా ఆ ప్రదేశంలో రోడ్ ప్రక్క పళ్ళు, పూలు, కూర కాయలు, ఇతర చిరు వ్యాపారులు రోడ్లను సగంవరకు ఆక్రమించటం తో ప్రధాన రోడ్లు ఇరుకుగా మారాయి. ప్రస్తుతం వారిని జరపటంతో విశాలంగా కన్పిస్తున్నాయి. ఇది మూడునాళ్ల ముచ్చట కాకుండా తిరిగి అక్రమణలు జరగకుండా చూడాల్సింది అధికారులే.

ఇక నగరంలో అనేక పార్కులు కన్పించటంలేదనే ఆందోళన వుంది. తమ ప్రాంతములో పిల్లలు ఆడుకునేందుకు లే అవుట్ చేసిన పార్కులు అక్రమణలు కాగా కొన్ని గతంలో పాలకులు అధికారులు కలసి మున్సిపాలిటీలో తీర్మానం చేసి అడ్డగోలు గా వేలంపేరుతో అమ్మేసి సొమ్ము చేసుకున్న వ్యవహారం, కొన్ని దొంగ పట్టాలు పుట్టించి అమ్ముకున్న వ్యవహారం కూడా అనేకం ఉన్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. పార్కులు, చెరువులు ఆక్రమించటం, అమ్మటం సుప్రీంకోర్టు ఆదేశాలకు తూట్లుపొడవటమే. ఎంత కట్టడాలున్న కూల్చే అధికారమిచ్చింది కూడా.కనుక ప్రభుత్వ పురపాలక సంఘానికి చెందిన కాళీ స్థలాలు,బందెలదొడ్లు, అగ్నిప్రమాదం జరిగినప్పుడు నీటినిల్వకోసం పట్టణంలో ఒక్కోటి ఎకరం విస్తీర్ణంలో 20 కి పైగా ఉండేవని పెద్దలు చెబుతున్న నలుమూలలా వున్న నూతులు తిరిగి స్వాదీనం చేసుకోవాలని నగరప్రజలు కోరుతున్నారు. అలాగే గుఫీవడం రోడ్డులోని రవాణా కార్యాలయం కోసం కేటాయించిన స్థలం విస్తీర్ణం ఎంత ఆ సర్వే నెంబర్లో వున్న ప్రభుత్వ భూమి మొత్తం పదిలంగా ఉందా లేదా అనేవిషయం కూడా దర్యాప్తు జరిపించి భూకబ్జా దారుల చేతుల్లోనుండి విలువైన ప్రభుత్వభూములు తిరిగి స్వాదీనం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఎన్నో ఏళ్లుగా అంతూ పొంతు లేకుండా అడ్డగోలు అక్రమణల అంతం చూస్తూ నగర అభివృదఫీకి, ట్రాఫిక్ మెరుగుదలకు, కొట్లాది భూములు బినామిలకు దోచిపెట్టిన ఆక్రమణలు ఏడుపు చేస్తున్న పట్టణం అభివృద్ధికి పట్టుదలతో పాటుపడుతున్న మంత్రి కొల్లు రవీంద్రను, కలెక్టర్ పర్యవేక్షణలో ఆక్రమణలు తొలగిస్తున్న నగర కమిషనర్ బాపిరాజులను మచిలీపట్టణం నగరప్రజలు కొనియాడుతున్నారు. ఈ ఆక్రమణలు పునరాగతం కాకుండా చూడాలని ప్రజలు వారిని కోరుతున్నారు.

# కళాశాలల్లో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సూచనలతో, జిల్లా పోలీసు శాఖ మార్చి 1వ తేదీ నుండి "మహిళా సాధికారత వారోత్సవాలు" నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సాధించిన ప్రగతిని గురించి అవగాహన కల్పించడం, మహిళల హక్కులు, సమానత్వం, భద్రత, రక్షణ కోసం పోలీసులు తీసుకుంటున్న చర్యలను తెలియజేయడం, అలాగే మహిళల శక్తిని, మానసిక స్థైర్యాన్ని, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ క్రమంలో, ఈరోజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలల విద్యార్థినులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని, తమ అభిప్రాయాలను ప్రదర్శించారు.

ఈ పోటీల్లో విజేతలను మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపిక చేసి బహుమతులు అందజేయనున్నారు. ఈ సందర్భంగా, పోలీసు అధికారులు మహిళా చట్టాలు, ఫోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, సామాజిక మాధ్యమాల వినియోగ పద్ధతి, సైబర్ నేరాల ముప్పు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. నేరాలు ఎదురైనప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, అత్యవసర సమయంలో పోలీస్ సహాయం ఎలా పొందాలో వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు క్రింది హెల్ప్‌లైన్ నెంబర్ల ఐన చైల్డ్ హెల్ప్ లైన్: 1098,మహిళా హెల్ప్ లైన్: 181,పోలీస్ హెల్ప్ లైన్: 100/112,సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్: 1930,సంప్రదించాలని సూచించారు.

# ఊబకాయంపై డాక్టర్ డి.డి నాయుడు వాకర్స్‌కు సలహాలు సూచనలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- ప్రపంచ ఊబకాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో వాకర్స్ సమావేశంలో డిస్ట్రిక్ట్ హాస్పిటల్ డాక్టర్ డి డి నాయుడు ఊబకాయం గురించి పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ పొడవుకు కి తగ్గ బరువు ఉండాలి. అలాగే పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలు రోజుకి 60 నిమిషాలు ఆటలు ఆడాలి. పరిగెత్తడం, సైకిల్ తొక్కడం ఈత కొట్టడం లాంటి వ్యాయామాలు చేయడం వలన ఆరోగ్యానికి బరువు పెరగకుండా ఉంటారు. అలాగే పిల్లలు లిమిట్ స్క్రీన్ టైం అంటే టీవీ చూడడం మొబైల్ చూడడం వీడియో గేమ్స్ ఆడడం పూర్తిగా తగ్గించాలి.రోజుకి గంట కంటే ఎక్కువ చూడకూడదు టీవీ చూస్తూ భోజనం చేయకూడదు. పిల్లలు రోజు ఆరోగ్యకరమైన స్నాక్స్ సాయంకాలం పూట జంక్ ఫుడ్ బదులు మంచి పళ్ళు నట్స్ అంటే బాదం పిస్తా లాంటివి తీసుకోవాలి,ఇంట్లో తయారు చేసిన స్నాక్స్, బెల్లం తో తయారు చేసిన పప్పు ఉండలు తీసుకోవడం ఎంతైనా మంచిది. అలాగే పెద్దవాళ్లు రోజు కూడా 30 నిమిషాలు వాకింగ్ కానీ స్విమ్మింగ్ కానీ శారీరక వ్యాయామం ప్రతిరోజు క్రమం తప్పకుండా చేయాలి. భోజనానికి చిన్న ప్లేట్లు వాడాలి. నెమ్మదిగా భోజనం చేయాలి. ఎక్కువగా నీళ్లు తీసుకుంటూ ఉండాలి.షుగర్ ఎక్కువ ఉన్న భోజనం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి అలాగే కూల్ డ్రింక్స్ పూర్తిగా మానేయాలి. ఒత్తిడి లేకుండా మనకి రోజు కూడా ధ్యానం ప్రాణయామ చేస్తూ ఉండాల ఒత్తిడి తగ్గడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది తినాలని కోరిక తగ్గుతుంది అలాగే రోజుకి 6 గంటల నుంచి ఏడు గంటల వరకు నిద్రపోవాలి తెలిపారు. కార్యక్రమంలో వాకర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మోటారు యాక్టు చట్టం రద్దు చేయాలి

## సంఘం జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ




బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):- ప్రభుత్వ ఉద్యోగాలు లేక స్వయం ఉపాధి పథకం కింద ఆటోలు, ప్రవేటు ఫైనాన్స్ నుండి అప్పులు తీసుకొని మారుమూల గ్రామాల నుండి పట్టణ ప్రాంతాలకు ప్రయాణికులను చేరవేస్తూ ప్రభుత్వాలకు కోట్ల రూపాయలు పన్నులు చెల్లిస్తూ తమ కుటుంబాలను పోషిస్తున్న డ్రైవర్లకు కంటి మీద కునుకు లేకుండా చేసే నూతన మోటారు యాక్టు చట్టం-106 (1), (2)ను వెంటనే రద్దు చేయాలని ఏ.పి. ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఎ.ఐ.టి.యు.సి. జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని వడ్డాది జంక్షన్ సినిమా హాలు వద్ద శ్రీదేవి ఆటోసంఘం కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంపై పునరాలోచన చేయాలన్నారు చంద్రబాబు అధికారంలోకి వస్తే ఆటో డ్రైవర్స్ %ఊ%మోటారు కార్మికులకు వాహనమిత్ర 15 వేల రూపాయలు ఇస్తామని, భారీగా జరిమానాలు పెంచే జి.ఓ. నెం.21, 31 రద్దు చేస్తామని, డ్రైవర్లకు సంక్షేమ బోర్డు చేస్తామనిహామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి 8 నెలలు దాటినా ఒక్క హామీ కూడా అమలు చేయకుండా డ్రైవర్లను నమ్మించి మోసం చేశారుఅన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా నాయకులు వాయిబోయిన శేఖర్, ఆటో కార్మికులు, తోట నూకరాజు, కాసుల రమణ, సిరా మావుళ్ళు, సుంకర రాము,గణేష్, తాడి శ్రీను, తోట అప్పారావు పాల్గొన్నారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పీడీఎఫ్ అభ్యర్థి ఎంఎస్ లక్ష్మణరావు మధ్య ప్రధానంగా పోటీ నడిచింది. అదే విధంగా ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుని రాజశేఖరం, పీడీఎఫ్ అభ్యర్థి వీర రాఘవులు మధ్య హెూరీహెూరీ పోరు నడిచింది. సోమవారం ఉదయం ఓట్ల లెక్కింపు మొదలవగా మంగళవారం తెల్లవారుజామున ఐదు గంటల ప్రాంతంలో కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితం వెలువడిరది. ఇక్కడ మొత్తం 2,41,873 ఓట్లు పోలయ్యాయి. ఆలపాటికి లక్షా 45 వేల 57 ఓట్లు వచ్చాయి. లక్ష్మణరావుకు 62,737 ఓట్లు వచ్చాయి. దీంతో ఆలపాటి ఘన విజయం సాధించారు.

కాగా, ఉత్కంఠగా సాగిన ఉభయ గోదావరి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం సాధించారు. ఆయన తన సమీప ప్రత్యర్థి పీడీఎఫ్ అభ్యర్థి వీర రాఘవులుపై గెలుపొందారు. దాదాపు అన్ని రౌండ్లలోనూ రాజశేఖరమే లీడిరగ్‌లో కొనసాగారు.

మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏడో రౌండ్ లెక్కింపు పూర్తయ్యే సరికి విజయానికి కావాల్సిన ఓట్లు (51శాతం) రాజశేఖరం సాధించారు. దీంతో మరో రౌండ్ లెక్కింపు ఉండగానే ఆయన గెలిచినట్లు అధికారులు ప్రకటించారు. ఎన్నికల అధికారి, ఏలూరు జిల్లా కలెక్టరు ఆయనకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేయన్నారు. ఏడు రౌండ్‌లు పూర్తయ్యేసరికి.. మొత్తంగా 1,12,331 ఓట్లను పేరాబత్తుల రాజశేఖరం సాధించారు. తన ప్రత్యర్థి దిడ్ల వీర రాఘవులుకు 41,268 ఓట్లు పోలయ్యాయి. దీంతో కూటమి అభ్యర్థి 71,063 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఏడు రౌండ్ల పూర్తయ్యే సరికి 1,96,000 ఓట్ల కౌంటింగ్ పూర్తయింది. వాటిలో చెల్లిన ఓట్లు 1,78,422 ఉండగా.. చెల్లనివి 17,578 ఓట్లున్నాయి. దాదాపు 22,000 ఓట్లు లెక్కించాల్సి ఉంది.

ఈ సందర్భంగా పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ, కూటమి అభ్యర్థిగా ఇంత గొప్ప విజయం సాధించినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, రెండు జిల్లాల పట్టభద్రుల ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పట్టభద్రుల హక్కుల సాధనకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వచ్చేలా ప్రయత్నం చేస్తా నని తెలిపారు.

## పులి పిల్లలతో సరదాగా..

అందించారు. అలాగే, జంతువుల కోసం ఏర్పాటు చేసిన ఎమ్మారై, సీటీ స్కాన్, ఐసీయూ వంటి సదుపాయాలు కలిగిన పశువైద్య వన్యప్రాణుల ఆసుపత్రిని వీక్షించారు.

## గంజాయి కేసుల్లో పట్టుబడితే

పెన్షన్ ఉన్నా నిలిపివేసేందుకు కసరత్తు చేస్తోంది. గంజాయి, మత్తు కట్టడిపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం గతంలోనే ప్రభుత్వానికి ఈ సిఫారసు చేసింది. గంజాయి వల్ల యువత నిర్వీర్యమైపోతోందని, భావితరాల భవిష్యత్తు, యువత, పిల్లల జీవితాలను దృష్టిలో పెట్టుకుని ఇటువంటి కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పడం లేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ నిర్ణయంపై అధికారిక ప్రకటన చేసి ప్రజాభిప్రాయం కోరిన తర్వాతే అమలు చేయనున్నట్లు తెలిసింది.

## ఔషధ ధరల పెంపు రాష్ట్రాల వైఫల్యమే

వ్యాఖ్యానించింది. ప్రైవేటు అస్పత్రులన్నీ రోగులు, వారి బంధువులతో బలవంతంగా అధిక ధరలతో కూడిన మందులను కొనుగోలు చేయిస్తున్నాయని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై తాజాగా సుప్రీంలో విచారణ జరిగింది.

తమ ఫార్మసీల నుంచే ఔషధాలు కొనుగోలు చేయాలని రోగులను బలవంతం చేయకుండా ప్రైవేటు ఆసుపత్రులకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. నియంత్రణ చర్యలు తీసుకోవడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, దానివల్ల రోగులు దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. పిటిషనర్ వాదనతో సుప్రీం ధర్మాసనం ఏకీభవించింది. రోగులకు సూచించిన ఔషధం వేరే చోట తక్కువ ధరకు లభిస్తున్నప్పుడు, దానిని తమ ఫార్మసీలోనే కొనుగోలు చేయాలని ప్రైవేటు ఆసుపత్రులు బలవంతం చేయకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ముఖ్యంగా సమాజంలోని పేద వర్గాలకు ప్రాణాధార ఔషధాలు అందుబాటు ధరల్లో లభించడం కష్టమైపోయిందని వ్యాఖ్యానించింది. పౌరులు ఈ రకమైన దోపిడీకి గురికాకుండా రక్షించేందుకు తగిన మార్గదర్శకాలు రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది.

ఇదే విషయమై గతంలో సుప్రీంకోర్టు రాష్ట్రాలకు నోటీసులు ఇచ్చింది. వాటికి ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బిహార్, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు స్పందించాయి. కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేశాయి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ధరల నియంత్రణ ఆదేశాలపైనే తాము ఆధారపడతామని పేర్కొన్నాయి. అత్యవసర ఔషధాలు అందుబాటు రేటులో లభ్యమయ్యేలా చూసేందుకు వాటి ధరలను నిర్ణయించినట్లు తెలిపాయి. ఆసుపత్రిలోని ఫార్మసీలోని మందులు కొనుగోలు చేయాలనే ఒత్తిడి ఏదీ లేదని కేంద్రం కోర్టుకు సమాధానమచ్చింది.

## గ్రామ, వార్డు సచివాలయాల సర్వే వేగవంతం

కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం సమీక్ష సమావేశం జరిగింది. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేపట్టాల్సిన పలు సర్వేల పురోగతిపై సమీక్షించారు. పీ 4 సర్వే, మిస్సింగ్ హౌస్ హెూల్డ్ డేటా, ఎంఎస్ఎంఈ సర్వే, వర్క్ ఫ్రం హెూమ్, హౌస్ ఇమేజ్, జియో కోఆర్డినేట్లు , తోలు కళాకారుల సర్వే లను మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఆధార్ లేని పిల్లలని గుర్తించాలన్నారు. పెండింగ్లో ఉన్న సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు . ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయిలో సర్వే ధృవీకరించాలని సూచించారు.

లబ్ధిదారులకు అవగాహన కల్పించి సర్వే పురోగతిని మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేలు సమర్థంగా నిర్వహించడం ద్వారా ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు వేగంగా అందించవచ్చునని అని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో డిఎల్డిఓ ఉషారాణి, జోనల్ కమిషనర్లు హాజరయ్యారు. ఎంపీడీవోలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## ప్రైవేటు బస్సుల ఇష్టారాజ్యం..

## ఆర్టీసీ అధికారుల చోద్యం

**పట్టించుకోని పోలీసులు**

శిరస్త్రాణం లేకుండా ద్విచక్ర వాహనాలపై వెళ్లే సామాన్యుల వెంటపడి మరీ ఫొటోలు తీస్తున్న ట్రాఫిక్ పోలీసులు... ఆర్టీసీ బస్‌స్టాండ్ వద్ద గంటల తరబడి ప్రైవేటు వాహనాలు నిలుపుతున్నా, పట్టించుకోకపోవడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మామూళ్లు అందుతుండడంతోనే పోలీసులు ఆయా బస్సుల జోలికి వెళ్లడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

## రక్షణ బడ్జెట్‌ను భారీగా పెంచనున్న చైనా

గతేడాది 232 బిలియన్ డాలర్లతో రక్షణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే 7.2శాతం ఎక్కువ. ఈ రక్షణ వ్యయంపై నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి స్పందిస్తూ.. బలమైన శక్తితోనే శాంతిని పరిరక్షించుకోవచ్చని అభిప్రాయపడ్డారు.

## ఓట్ల తొలగింపుపై విచారణకు 'సిట్'

కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. సిట్‌కు పోలీస్ స్టేషన్ హెూదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బృందం సీఐడీ డీజీపీ నియంత్రణలో పనిచేయనుంది. అలాగే సిట్ బృందానికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందించాలని బాపట్ల జిల్లా ఎస్పీని ప్రభుత్వం ఆదేశించింది. ప్రతి మూడు నెలలకు ఒకసారి సిట్ బృందం దర్యాప్తు పురోగతిని ఈసీకి దర్యాప్తులో భాగంగా సిట్ ఎవరినైనా విచారించి, అరెస్టు చేయవచ్చునని ఉత్తర్వుల్లో పేర్కొంది.

**సిట్ ఏర్పాటు నేపథ్యం...**

అప్పటి పర్చూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి ఆమంచి కృష్ణమోహన్ తప్పుడు ధ్రువీకరణ పత్రాలు, మోసపూరిత సమాచారంతో ఓట్లను తొలగించేలా కుట్రలు చేశారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమగ్ర సమాచారాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. అక్రమాలకు పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదని పట్టుదలతో పోరాటం చేశారు. పర్చూరు నియోజకవర్గంలో ఓట్ల తొలగింపు కోసం గంప గుత్తగా ఫాం-7 దరఖాస్తులు చేశారని, 24 వేల ఓట్లను ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా తొలగించారని ఏలూరి సాంబశివరావు తన ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, హెూంమంత్రి అనిత, డీజీపీలను స్వయంగా కలిసి పూర్తి ఆధారాలతో వివరించారు. ఎమ్మెల్యే ఏలూరి ఫిర్యాదు పై స్పందించిన ప్రభుత్వం పర్చూరులో 24 వేల ఫాం-7 దరఖాస్తులు పెట్టడంపై తాజాగా సిట్ బృందాన్ని ఏర్పాటు చేసింది.

**ఓటర్ల తరపున పోరాడిన ఏలూరి**

పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమ మార్గంలో 24 వేలకు పైగా ఓట్లు తొలగించేందుకు వైసీపీ నేతలు,కార్యకర్తలు ఫాం-7 దరఖాస్తులు చేయించిన వ్యవహారం అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఎమ్మెల్యే ఏలూరి ఓట్లు కోల్పోయిన ఓటర్లు తరపున పెద్ద ఎత్తున పోరాటం చేశారు. ఎన్నికల కమిషనర్‌ను కలిసి వినతి పత్రాలు అందజేశారు. అర్హులైన ఓటర్లను అన్యాయంగా తొలగిస్తున్నారని సాక్షాధారాలతో సహా ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో ఎమ్మెల్యే ఏలూరి న్యాయపోరాటానికి దిగారు. గత ప్రభుత్వంలో అధికార యంత్రాంగం మొత్తం అధికార పక్షానికి కొమ్ముకాస్తుందని, సాక్షాలతో సహా ఏలూరి నిరూపించడంతో పలువురు అధికారులు సస్పెండ్ అయ్యారు.

## ఉద్యోగులకు నైపుణ్య శిక్షణ

విభాగాల వారీగా అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతో ప్రత్యేక సమావేశం, సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏయు రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయమని వినతిపత్రం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి మండలంలోని పంచాయతీ నిధులు ద్వారా తుమ్మపాల, కొత్తూరు, సత్యనారాయణపురం పంచాయితీల పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయమని చేయమని కోరుతూ మంగళవారం జిల్లా పంచాయతీరాజ్ అధికారిణి ఆర్. శిరీష రాణి ని అనకాపల్లి టౌన్ సిఐ విజయ్ కుమార్, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వరరావు కలిసి టౌన్ పరిధిలో ఉన్నటువంటి మూడు పంచాయతీలు కు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయమని వినతి పత్రం అందజేశారు.

## ఏయూ వీసీని కలిసిన సెయింట్ జోసెఫ్ కళాశాల సిబ్బంది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులప తిగా బాధ్యతలు చేపట్టిన ఆచార్య జి.పి.రాజశేఖర్ను మంగళ వారం సెయింట్ జోసెఫ్ కళాశాల ప్రి న్సిపాల్, అధ్యాపకులు మ ర్యాదపూర్వ కంగా కలిశారు. వీసీకి పుష్పగుచ్చం అంద జే సి శు భకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీసీ ప్రిన్సిపాల్ డా సిస్టర్ షైజీ ని కళాశాల ని ర్వహణ ఇతరత్రా అంశాల గురించి అడిగి తెలుసు కున్నారు. నాక్ గుర్తింపుతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తు న్న కళాశాలను మరింత ప్రగతిపథంలో నడిపించాలని సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ అధికారి సిస్టర్ మేరీ, నాన్సీ, దిపాలి, ద్వితీయ భాష విభాగ అధ్యక్షులు డాక్టర్ పి.కె. జయలక్ష్మి, అధ్యాపకులు డా. సుధ, డాక్టర్ పి.అరుణ, డాక్టర్ సుజాత అభినందనలు తెలిపారు

## ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి 20281 కోట్లు ఎస్సీల సంక్షేమానికి కేటాయించడంపై హర్షం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):-** విజన్ ఉన్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన బడ్జెట్ జన రంజకమైందని జగ్గంపేట నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు ,కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి, రత్నం ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దారా యేసురత్నం పేర్కొన్నారు. మంగళవారం గండేపల్లి మండలం మురారి లో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఉపయోగపడేలా రాష్ట్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి, కొణిదల పవన్ కళ్యాణ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ లు శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎస్సీలకు ప్రాధాన్యతిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కు జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ ల అభివృద్ధికి 20281 కోట్లు ఎస్సీల సంక్షేమానికి కేటాయించడం పై ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీలను పూర్తిగా నిర్వీర్యం చేసిదని విమర్శించారు. ఎన్డీఏ కూటమి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అభివృద్ధి సంక్షేమానికి కోట్లు రూపాయలు కేటాయించడం అభినందనీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యా రంగానికి భారీగా నిధులు కేటాయించడం విశేషమని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 2025-26 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలకు నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలో భాగంగా తల్లికి వందనం పథకం కింద బడ్జెట్ లో ప్రభుత్వం రూ.9,407 కోట్లు కేటాయించిందన్నారు. చదువుకునే విద్యార్థులకు ప్రతి ఏటా రూ. 15 వేలను ఈ పథకం కింద ఆర్థిక సహాయం అందించనుందని తెలిపారు. ఒక్క ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నా అందరికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో చదివే విద్యార్థులకు తల్లికి వందనం పథకం వర్తించనుందన్నారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం నుంచి దీన్ని అమలు చేయనున్నారని, ఒకటి నుంచి 12 తరగతుల వరకు చదివే విద్యార్థులు మాత్రమే ఈ పథకం కింద అర్హులని సూచించారు. విద్యార్థుల తల్లి బ్యాంకు ఖాతాలో ఈ డబ్బును జమ అవుతోందన్నారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం జూన్ లో ప్రారంభం కానున్నప్పటికి మే నెలలోనే విద్యార్థుల తలల ఖాతాల్లోకి తల్లికి వదనం సొమ్ము జమ చేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. కాగా అమ్మఒడి పేరుతో విద్యార్థులు, తల్లిదండ్రులను మోసం చేసిన వైకాపా తల్లికి వదనం పథకం పట్ల దుష్ప్రచారం చేస్తోందని, ఆ దుష్ప్రచారాన్ని నమ్మాల్సిన అవసరం లేదని అన్నారు.

# ఏయూలో సమస్యలు పరిష్కరించాలని నిరసన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలిందనటంలో ఎటువంటి సందేహము లేదు అనేక సందర్భాలలో విశాఖపట్నం విచ్చేసినప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరి విద్యాశాఖ మంత్రి లోకేష్ అనేక సమస్యల ఆంధ్ర యూనివర్సిటీ మరియు విశాఖపట్నం ప్రజలు వారికి విన్నవించుకున్న విషయము తెలిసిన విషయమే అయినా సమస్యలన్నీ అపరిష్కారం గానే ఉండటం వలన ఉత్తరాంధ్ర మేధావులు కూటమి బలపరిచినటువంటి అభ్యర్థికి ఓటు వేయలేదంటంలో అతిశయోక్తి కాదు అదే రకంగా ఉత్తరాంధ్రలో విద్యా కుసుమాలను అందించే విశ్వవిద్యాలయంలో అనేకమైనటువంటి డిపార్ట్మెంట్స్ మరియు అనేక సబ్జెక్టులను మూతవేసినటువంటి విషయం అందరికీ తెలిసిందే ఈ సమస్య ఇ ప్పటికీ అపరిచితంగానే ఉన్నవి. యూనివర్సిటీలోని ఇంచార్జ్ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ శశిభూషణ్ రావు గత ప్రసాద్ రెడ్డి పాలననే కొనసాగించారని అభియోగం ఉన్నది. గత ప్రభుత్వంలో కొన్ని డిపార్ట్మెంట్లను మెర్జ్ చేసే ప్రతిపాదనను తెర మీదకు తీసుకువచ్చారు అదే రకంగా వాటికి కూడా ఇంచార్జ్వైస్ ఛాన్సర్ పరిష్కారం చూపలేదు. శత జయంతి సందర్భంగా వాటి కి పూర్వ వైభవము తీసుకురావలసిన అవసరము ప్రస్తుత వైస్ ఛాన్సర్ మీద ఎంతైనా ఉంది అదే రకంగా ఆంధ్ర యూనివర్సిటీలో టర్మ్ అయిపోయిన ఏ డేట్ ఫ్యాకల్టీని వెనక్కి పంపించడంలో గత వైస్ ఛాన్సర్ సమస్యను పరిష్కరించలేదు అదే రకంగా వారికి యూనివర్సిటీలో అనేకమైనటువంటి పదవులు కూడా కట్టబెట్టడం అన్యాయమని మేధావులు అనేక పర్యాయాలు అధికారులకే తెలియజేసిన పట్టించుకోకపోవడం విశేషం. ఆంధ్ర యూనివర్సిటీ లో టీడీపీ రాజకీయ నాయకులు జోక్యం ఎక్కువగా ఉండటం కొన్ని సమస్యలు పరిష్కారం కాకపోవటానికి ఒక కారణంగా అభిప్రాయపడుతున్నారు ఆంధ్ర యూనివర్సిటీని అన్ని రకాలుగా పక్కకు పెట్టి గీతం యూనివర్సిటీ ని అభివృద్ధి చేయాలనే ఆలోచన ఒక ముఖ్య రాజకీయ నాయకుడికి ఉన్నట్టుగా మేధావుల అభిప్రాయపడుతున్నారు అనేక సందర్భాల్లో యూనివర్సిటీ వ్యవహారాల్లో తల దూర్చి సమస్యలను పరిష్కృతంగా ఉంచారనేది ఒక సమాచారం అదే రకంగా ఉత్తరాంధ్రలో కూడా అనేక సమస్యలను కోటం ప్రభుత్వం పెద్దగా దృష్టి పెట్టకపోవడం ఎక్కువగా అమరావతి పోలవరం మీద దృష్టి పెట్టడం ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం ప్రాంతాన్ని కూడా పూర్తిగా విస్మరించడం గత ప్రభుత్వం విశాఖపట్నాన్ని రాజధానిగా చేస్తానని హామీ ఇవ్వడం ఉత్తరాంధ్ర ప్రజల్లో కోటం ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేకతను ఈ ఎలక్షన్ ద్వారా ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ఓటు ద్వారా తెలియజేశారు ఈ సందర్భంగా ఇకనైనా కోటను ప్రభుత్వం ఉత్తరాంధ్ర మరియు ఆంధ్ర యూనివర్సిటీలోని పలు సమస్యలను పరిష్కరించవలసినటువంటి అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి తెలియపరుస్తున్నారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆర్.ఎ.ఎమ్.పి. పథకం ద్వారా ఉచిత శిక్షణ కార్యక్రమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఆర్.ఎ.ఎమ్.పి. పథకం ద్వారా ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజరు జి. నాగరాజారావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ అనకాపల్లి జిల్లా లోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందుటకు ఆర్.ఎ.ఎమ్.పి. పథకం ద్వారా వ్యవస్థాపకత మరియు నైపుణ్య అభివృద్ధి పై శిక్షణ ఇవ్వటం జరుగు తుందని తెలిపారు. ఎంఎస్ఎంఈ (సూక్ష్మ,చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు) ఎ.పి.ఎం. ఎస్.ఎం.ఇ. అభివృద్ధి సంస్థ వారి ద్వారా గుర్తింపు పొందిన శిక్షణ సంస్థ ట్రెండ్జ్ ఐ టి వారిచే నిర్వహించబడునని ఆయన తెలిపారు.ఎంటర్ప్రెన్యూర్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా ఎం ఎస్ ఎం ఈ పై నెల రోజులు ఉచిత శిక్షణ ఇవ్వబడునని, స్వయంఉపాధి ద్వారా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దెందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమమన్నారు. కావున ఈ శిక్షణ కార్యక్రమం అందరూ సద్వినియోగం చేసుకొని, శిక్షణ అనంతరం సర్టిఫికెట్ పొంది, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు స్థాపించుటకు అవసరమైన అవగాహన, ప్రాజెక్ట్ ప్రిపరేషన్, పథకాల వివరాలు, మార్కెట్ పై అవగాహన కలిగి, తద్వారా ఉపాధి పొందవచ్చునని ఆయన తెలిపారు.ఈ శిక్షణ తరగతులు అనకాపల్లిలో ట్రెండ్జ్ ఐ టి, 12-46 మాక్స్ షాపింగ్ మాల్ పైన, 3 వ ఫ్లోర్, ఉషాప్రైమ్ పక్కన, కాంప్లెక్స్ దగ్గర మరియు చోడవరం ట్రెండ్జ్ ఐ టి, 5-20, లక్ష్మి పురం రోడ్, వేంకటేశ్వరస్వామి గుడి ఎదురుగా కల కేంద్రాలలో మార్చ్, 2025, 8 వ తేదీ నుండి నిర్వహించబడునని తెలిపారు. అనకాపల్లి సెంటరుకు సంబంధించి 9502166626, 9948519782 నెంబర్లలోను, చోడవరం సెంటరుకు సంబంధించి 7386084548, 7799883952 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.కావున ఈ ఉచిత శిక్షణ కు హాజరు కాదలచిన 18 నుండి 58 సంవత్సరాలు వయస్సు కలిగి,ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, కులధ్రువీకరణ పత్రం, తెల్లరేషన్ కార్డు తీసుకొని మార్చి 5వ తేదీనుండి సంప్రదించాలని ఆయన తెలిపారు.

## పిల్లలపై లైంగిక వేదింపులు జరుగకుండా చర్యలు తీసుకోవాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** పిల్లలపై లైంగిక వేదింపులు జరుగకుండా వారిని జాగ్రత్తగా చూసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. పి.రవికుమార్ తెలిపారు. మంగళవారం వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం లో పిల్లలపై లైంగిక వేదింపులు ఏ విధంగా నివారించాలి అనే అంశంపై ఒక్క రోజు అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ పిల్లలపై లైంగిక దాడులు జరగకుండా చూసుకోవడం మనందరి భాద్యత అని తెలిపారు. లైంగిక దాడులకు పాల్పడిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించడం జరుగుతుందని తెలిపారు. లైంగిక వేదింపులపై పిల్లలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని, అపరిచితులతో జాగ్రత్తగా మసలుకొనేటట్లు జాగ్రత్తలు తెలియజేయాలని తెలిపారు.ఎన్.సి.డి. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. .జె. ప్రశాంతి మాట్లాడుతూ పిల్లలపై లైంగిక దాడులు జరగకుండా చూసుకోవడం తల్లి తండ్రుల భాధ్యతే కాకుండా మన అంధరి భాద్యత అని దీనిపై సమాజం అవగాహణతో వుండాలని తెలియజేశారు. పిల్లలకు గుడ్ టచ్- బేడ్ టచ్ పై అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి ట్రైనర్ ఉదయ్ కుమార్ మరియు సైకాలజిస్ట్ బి. నాగ రాజు మాట్లాడుతూ ఈ రోజుల్లో పిల్లలు పలు లైంగిక వేదింపులకు గురి అవుతున్నారని, వీటి నుండి పిల్లలు ఏ విధంగా అప్రమత్తంగా వుండాలని వివరించారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు వుండేవని, నేడు స్వతంత్ర కుటుంబాలుగా జీవించుట వలన పిల్లల మానసిక ఎదుగుదలకు సరైన విషయాలు భోదించేవారు లేకపోవటం జరుగుతుందన్నారు. పిల్లలకు ఏది మంచో ఏది చెడో ఉపాధ్యాయులు కూడా తెలియజేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ సి.డి.పిఓ. లు, గవర్నమెంట్ మెంటల్ హెల్త్ హాస్పిటల్ సిబ్బంది, సైకియాట్రిస్ట్ డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్ వెన్షన్ పిడియాట్రిషియన్, మెడికల్ ఆఫీసర్ , డిఈఐసి మేనేజర్ మరియు వైద్య ఆరోగ్య శాఖా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో మహిళ దినోత్సవం వేడుకలు

**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మహిళల పట్ల సమాజంలో ప్రతి ఒక్కరూ గౌరవంగా మేలగాలని ఐసిడిఎస్ పిఓ పుష్ప దేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ పిఓ పుష్పవతి ఆధ్వర్యంలో మంగళవారం బుచ్చయ్యపేట మండలం వడ్డాది సెక్టార్ పరిధిలో ఎల్. సింగవరం, లోపూడి, బంగారుమెట్ట అంగన్వాడి కేంద్రాల్లో మహిళ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, స్థానిక మహిళలతో కొవ్వతులతో ర్యాలీలు నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు ఇందులో భాగంగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి మైనర్ వివాహాలు చేయకూడదని నినాదాలతో ప్రతిజ్ఞ చేశారు. మహిళలతో మైనర్ వివాహాలు చేయబోమని సంతకాల సేకరణ నిర్వహించారు. వాతావరణ కాలుష్య నివారించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తెలిపారు. ఈ సందర్భంగా పుష్పదేవి మాట్లాడుతూ సమాజంలో అత్యున్నత స్థానంలో మహిళలు ఉన్నారని అన్నారు. వీరికి 18 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయరాదని అలా చేసినట్లయితే చట్ట రీత్యా నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజరాజేశ్వరి, అంగన్వాడి కార్యకర్తలు, రాధాలక్ష్మి, కడియం జ్యోతి, సత్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వేసవి కాలంలో తాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి

### ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** వేసవికాలంలో అనకాపల్లి జిల్లాలో ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్ సూచించారు.జిల్లా వ్యాప్తంగా పంచాయతీల్లో, మున్సిపల్ పరిధిలో నీటి సరఫరాను మెరుగుపరిచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా నీటి కొరత ఏర్పడితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో తాగునీటి సరఫరా జరిగేలా అందుబాటులో ఉన్న నీటి వనరులను, బోర్ వెల్స్ ను, వాటర్ ట్యాంకులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, తదనుగుణంగా సంబంధిత జిల్లా ప్రభుత్వ యంత్రాంగం పనిచేసేలా చూడాలని కలెక్టర్ ను ఎంపీ కోరారు.

## ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో దరఖాస్తు ప్రవేశాలకు ఆహ్వానం

### ప్రిన్సిపల్ టివిఎం మోహన్



**కొయ్యూరు, (విశాఖ సమాచారమ్):-** 2025-26 సంవత్సరంలో కొయ్యూరు గురుకుల పాఠశాలలో విద్యార్థులు చేరడానికి దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ టివిఎం మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.5 వ తరగతిలో చేరడానికి మరియు 6,7,8,9 తరగతుల్లో మిగిలిన ఖాళీలకు గాను ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 5 వ తరగతిలో 80 సీట్స్ తోపాటు 6 వ తరగతిలో 15 ఖాళీలు, 8 వ తరగతిలో 3 ఖాళీలు, 9 వ తరగతిలో 2 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు ఈ వెబ్సైట్ చూడాలని, 25.2.25 నుండి 25.3.25 లోపు దరఖాస్తులను ఆన్లైన్లో సమర్పించాలని, ఇతర సమాచారం కొరకు పాఠశాల వద్ద వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కే శివాజీ పాల్గొన్నారు.

## వైభవంగా వేణుగోపాల స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ



**కే.కోటపాడు, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి జిల్లా కే కోటపాడు మండలంలోని సింగన్న దొరపాలెం గ్రామంలో వెలసిన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా సోమవారము జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు ఈ తెల్లవారు 5:00 నుండి వచ్చాక పూజా కార్యక్రమాలు నిర్వహించారు . ఉదయం నుంచి భక్తులు చేరుకొని పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన జరిపారు. తప్పెట గుళ్ళు చిడతలు అందరినీ ఆకర్షించాయి. సాయంత్రం పలు సాంస్కృతి కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో యాదవ్ నాయకులు( విశాఖ) భరిని కాన రామారావు, బాబురావు, సబ్బి శ్రీను, భరిణికన నరసింహమూర్తి, కాయిత సత్యనారాయణ, ఎలమంచిలి ధర్మారావు నంబరు అప్పారావు, పళ్ళ అప్పారావు, కాయిత రాంబాబు, ఎర్రి నాయుడు, ఉరిటి బద్రి యాదవ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం లో యోగా కార్యక్రమం



**కె.కోటపాడు, (విశాఖ సమాచారమ్):-** కోటపాడు అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ ఆధ్వర్యంలో ఇవాళ యోగ కాయక్రమం నిర్వహించారు. అందులో భాగంగా సిడిపిఓ వి మంగతాయారు మరియు సూపర్వైజర్ ఎల్ బి సుశీల, ఎన్ కళ్యాణి, రాములమ్మ, ఆదిలక్ష్మి అంగన్వాడి కార్యకర్తలు కుమారి, లక్ష్మి, గౌతమి మరియు మహిళా పోలీస్ పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

బుధవారం 5-3-2025

## ఉక్రెయిన్‌కు అమెరికా షాక్!

రష్యాతో యుద్ధం నేపథ్యంలో ఉక్రెయిన్‌కు అందించే మిలిటరీ సాయాన్ని నిలిపివేస్తూ అగ్రరాజ్యం అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీ ఇటీవల మీడియా ఎదుటే వాగ్వాదానికి దిగడం యావత్ ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. ఈ క్రమంలో అగ్రరాజ్యం కీలక నిర్ణయం తీసుకుంది. రష్యాతో యుద్ధం నేపథ్యంలో కీవ్‌కు అందించే మిలిటరీ సాయాన్ని నిలిపివేసింది. 'అధ్యక్షుడు ట్రంప్ శాంతిస్థాపనపై దృష్టిసారించారు. మా భాగస్వాములు కూడా ఆ లక్ష్యానికి కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉంది. మేము మా సాయాన్ని నిలిపివేస్తున్నాం. ఇది ఒక పరిష్కారాన్ని చూపిస్తోంది' అని వైట్ హౌస్ అధికారి తెలిపారు. అయితే, ఇది తాత్కాలికమేనని వెల్లడిరచారు. రష్యాతో శాంతి చర్చలకు కీవ్‌పై ఒత్తిడి తెచ్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు భావించవచ్చు

రష్యా చేస్తున్న యుద్ధానికి తెర దించడానికి శాంతి ఒప్పందం కుదర్చడం, దానికి బదులుగా ఉక్రెయిన్‌లోని అరుదైన ఖనిజాల తవ్వకానికి అనుమతించాలని అమెరికా చేసిన ప్రతిపాదనపై చర్చించడానికి జెలెన్‌స్కీ గతవారం శ్వేతసౌధానికి వెళ్లారు. భవిష్యత్తులో తమపై రష్యా ఏదైనా దురాక్రమణకు పాల్పడితే రక్షణ కల్పించాలని ఆయన ఒత్తిడి చేశారు. ఇది అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్‌లకు ఆగ్రహం తెప్పించింది. సాయం అందించిన దేశానికి కృతజ్ఞతలు చెప్పడం మాని.. అవమానిస్తున్నారంటూ వారు జెలెన్‌స్కీపై మీడియా ముందే మండిపడ్డారు. ఈ చర్చలు కాస్తా రసాభాసగా మారడంతో ఖనిజాల ఒప్పందంపై సంతకం చేయకుండానే శ్వేతసౌధం నుంచి జెలెన్‌స్కీ బయటకు వచ్చేశారు.

ఇక, అగ్రరాజ్యంతో ఖనిజాల ఒప్పందానికి తాము సిద్ధమేనని లండన్‌లో ఐరోపా దేశాధినేతల సమావేశం అనంతరం జెలెన్‌స్కీ పేర్కొన్నారు. అమెరికాకు ఉక్రెయిన్ ప్రజలు ఎప్పుడూ రుణపడి ఉంటారని, ట్రంప్‌తో మరోసారి భేటీకి వెళ్తానన్నారు. రష్యాతో యుద్ధం ముగింపు ఇంకా సుదూరతీరంలోనే ఉందని, అప్పటివరకు అగ్రరాజ్యం సహకారం అందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలోనే వాషింగ్టన్ మిలిటరీ సాయం నిలిపివేయం గమనార్హం. ఉక్రెయిన్‌లో 500 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 43 లక్షల కోట్లు) విలువైన ఖనిజ సంపద ఉంది. దీనిపై పెత్తనం కోసం అమెరికా కన్నేసింది. దానిలో భాగంగానే రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా ఉక్రెయిన్ కు బాంబులు సరఫరా చేస్తోంది. ఇప్పుడు ఖనిజాలపై పెత్తనం ఇవ్వాలని కోరింది. దీనిపై ఒప్పందం చేసుకునేందుకు జెలెన్సకి వైట్ హౌస్‌కు వెళ్ళాడు. ఆ సమయంలో ఇద్దరు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. అయితే ఉక్రెయిన్‌లో అరుదైన ఖనిజాల నిల్వలు ఉన్న కొన్ని ప్రాంతాలు ప్రస్తుతం రష్యా నియంత్రణలో ఉన్నాయి.

### పంచాంగం

బుధవారం 5-3-2025
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాణాయణం, శిశిరరుతువు
ఫాల్గుణ మాసం

| | |
|---|---|
| తిథి | : శు. షష్టి ప. 12.52 |
| నక్షత్రం | : కృత్తిక రా. 01.08 |
| వర్జ్యం | : ప. 1.52 ల 3.22 |

## మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫొటోతో సహా ప్రచురిస్తాము.

**మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్**
**vspnews4@gmail.com**
**వాట్సాప్ నంబర్ : 9100986585.**

## దేశంలోనే అతి పిన్న వయస్కురాలైన ఐఏఎస్ అధికారిణి



మహేంద్రగఢ్, (విశాఖ సమాచారమ్):- హర్యానాలోని మహేంద్రగఢ్ జిల్లాకు చెందిన దివ్య తన్వర్ చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయింది. బీఎస్సీ డిగ్రీ పూర్తి చేసిన వెంటనే యూపీఎస్సీ సివిల్స్‌పై దృష్టి పెట్టింది. గురువుల ప్రోత్సాహంతో కోచింగ్ తీసుకుంది. 21 ఏళ్ళకి తన తొలి ప్రయత్నంలో 438వ ర్యాంకు సాధించి IPS అయ్యింది. 22 ఏళ్లకి రెండోసారి ఆల్ ఇండియా 105వ ర్యాంకు కొట్టి ఐఏఎస్ అధికారిణి అయ్యింది. దేశంలోనే అతి పిన్న వయస్కురాలైన ఐఏఎస్ అధికారిణిగా అందరి దృష్టిని ఆకర్షించింది.

# పరిపక్వత లేకుంటేే బూడిదలో పోసిన పన్నీరే



సూఫీ జ్ఞాని జలాలుద్దీన్ రూమీని ఒకరడిగారు...

"ఫలానా మత్రగంథం చదవడం మంచిదేనా...దానిని చదవవచ్చా" అని.

ఈ ప్రశ్నకు రూమీ జవాబిస్తూ "దానిని చదవడం వల్ల మంచిమార్గంలో నడిచే స్థితిలో నువ్వున్నావా...అనేది ముందుగా తెలుసుకోవాలి... " అని.

ఆ మాటకొస్తే ఏ పుస్తకంలోనైనా మంచి విషయాలు ఉండొచ్చు. కానీ ఏం లాభం... ఆ మంచిని ఉపయోగించుకోవడంలోనేగా మంచితనం ఉంటుంది. లేకుంటే ఎన్ని మంచి పుస్తకాలు చదివినా లాభమేముంటుంది.

చెవులేవీ పని చేయనప్పుడు అతనికి మధురమైన సంగీతమైనా ఒకటే... రణగొణ ధ్వనైనా ఒకటే....కంటిచూపులేని వ్యక్తికి రవివర్మ పెయింటింగ్ చూపించినా ఒకటే.. పికాసో పెయింటింగ్ చూపించినా ఒకటే.

భావం, చిత్రం ఎంత గొప్పవైనా ఉన్నతమైనదైనా అంతకన్నా ముఖ్యం వాటిని చదివి చూసి ఆస్వాదించే మనసుండాలి. లేకుంటే నిష్ప్రయోజనమే.

ఉదాహరణకు ఓ కుక్క ఓ కొబ్బరిబొండాం నోట కరచుకుని పరిగెత్తుతుండొచ్చు. ఆ కొబ్బరిబొండాకు కన్నం చేస్తేనేగా అందులోని నీరు తాగగలం. కానీ ఆ కొబ్బరిబొండాంని బద్దలు కొట్టే శక్తికి కుక్కకు లేదు. అప్పుడది ఎంత దూరం దాంతో పరుగెత్తినా లాభమేముంటుంది. పైగా దానికి లాభం లేకపోవడమే కాదు కదా ఇతరులను తన దగ్గరకు రానివ్వదు.

ఆత్మజ్ఞానంలో అంతరంగం అనేదే ముఖ్యం. విలువైన వ్రజాన్ని ఎవరైనా ఓ చినిగిన బట్టలో కట్టి దాస్తారా...

మనసుకి పరిపక్వత లేనప్పుడు జ్ఞానాన్వేషణకోసం ఎన్ని ప్రదేశాలు, ఎన్ని ఆలయాలు సందర్శించినా ఫలితముండదు. తన లోపల సమస్యలుంచుకొని వాటిని కాదని ఎక్కడ తిరిగితే ఏం లాభం....

కనుక మనసుకి స్వీకరించే శక్తి ఉంటేనే ఏదైనా ఫలితం ఉంటుంది.

సరైన స్థితికి చేరాలంటే మనలో ఎంతో కొంత చైతన్యమనేది ఉండాలి.

పువ్వు వికసించినప్పుడేగా అందులోని మకరందం వినియోగానికి వస్తుంది. అంతేకాదు, దానిపై సీతాకోకచిలుకో తుమ్మెదో వాలుతుంది. తన దాహం తీర్చుకుంటుంది. అలాకాకుండా పువ్వు వికసించకుండా మొగ్గగానే ఉంటే అది ఎవరిని ఆకర్షిస్తుంది. ఏ సీతాకోకచిలుక దానిమీదకు వాలుతుంది.

అందుకే అంటారు, మనసు వికసించి పరిపక్వతనేది కలగాలని. లేకుంటే ఎంత మంచి పుస్తకం చదివినా ఎంత మంచి బొమ్మను చూసినా ఎంత మంచి పని చేసినా ఆనందం కలగదు. పువ్వు వికసిస్తేనే మొక్కకు అందం. కంటిచూపుకీ ఆహ్లాదం. కనుక చైతన్యవంతులు కావడానికి మనసుని ఖాళీగా ఉంచుకోకుండా సన్మార్గంలో చక్కటి ఆలోచనలతో, సత్కార్యాలతో ముందుకు సాగాలి. అప్పుడే నిజమైన సంతోషం కలుగుతుంది. లేకుంటే ఏదైనా బూడిదలో పోసిన పన్నీరేసుమా...

**- యామిజాల జగదీశ్**

# మూర్ఖపు రాజు

## (నవ్వుల్లో ముంచెత్తే హాస్య కథ)



ఒక ఊరిలో ఒక రాజు ఉండేటోడు. ఊరందరిదీ ఒక దారైతే వులిపి కట్టెది ఒక దారన్నట్లు ఏ పనైనా సరే ఎవరూ చేయనట్లు చేయాలి. అప్పుడే మనల్ని జనాలంతా పది కాలాలపాటు గుర్తు పెట్టుకుంటారు అనుకునేటోడు. రాజు మాటకు రాజ్యంలో తిరుగులేదు. నించోమంటే నించోవాలి. కూర్చోమంటే కూర్చోవాలి. ఎదురు తిరిగి నోరు తెరిచి ఎవరైనా మాట్లాడితే వానికి అదే ఆఖరు రోజు. ఈ భూమ్మీద నూకలు చెల్లిపోయినట్లే. దాంతో జనాలంతా భయపడి లోపల్లోపల తిట్టుకోవడమేగానీ బయటకు మాత్రం పల్లెత్తు మాట కూడా అనేటోళ్లు కాదు. రాజు ఏం చెప్పినా సరే ఆహా ఓహో అని ఒకటే పొగడ్డం.

ఒకసారి ఆ రాజుకు ఒక ఆలోచన వచ్చింది. ఈ లోకంలో అందరూ రాత్రి పూట పడుకొని, పగలు పని చేస్తా వుంటారు కదా. దానిలో గొప్పేముంది. మన రాజ్యంలో జనాలంతా పగటి పూట పడుకొని రాత్రి పూట పని చేస్తే మన రాజ్యం పేరు చుట్టుపక్కలంతా మారుమోగిపోతుంది అనుకున్నాడు. ఆలోచన వచ్చిందే తడువుగా ఆదేశాలు జారీ చేశాడు. జనాలు అదిరి పోయినారు. కానీ అసలే రాజు. దానికి తోడు కొంచెం తిక్క. ఎదురు తిరిగితే అంతే... లోపలేసి తన్నిన చోట తన్నకుండా తంతాడు. దాంతో ఏం చేయలేక నెమ్మదిగా జనాలంతా పగటిపూట పండుకొని రాత్రిపూట పని చేయడం మొదలు పెట్టినారు.

ఒకసారి ఒక గురువు తన శిష్యులతో కలసి దేశ సంచారం చేస్తా చేస్తా... ఆ ఊరికి చేరుకున్నాడు. చూస్తే ఇంకేముంది వీధులన్నీ నిర్మానుష్యంగా వున్నాయి. చిన్న చప్పుడు కూడా లేదు. అంగళ్లన్నీ తాళాలు వేసి వున్నాయి. తలుపులు మూసి వున్నాయి. ఎంత వెతికినా ఒక్కడంటే ఒక్కడు కూడా కనబడలేదు. ఇంత పట్టపగలు ఎవరూ బయట తిరగడం లేదేమి అనుకున్నారు. రాత్రి కాగానే ఊరంతా అంగళ్లు తెరుచుకోవడం మొదలు పెట్టినాయి. ఎవరి పనులు వాళ్ళు చకచకా చేసుకోసాగినారు. వీధులన్నీ కళకళలాడ సాగినాయి.

గురుశిష్యులు ఇద్దరికీ ఆకలి దంచేస్తోంది. పొద్దున్నుంచి తినడానికి ఏమీ దొరకలేదు కదా... దాంతో ఒక అంగడికి పోయినారు. అక్కడ ఏమి కొనుక్కున్నా ఎంత తిన్నా ఒక్క రూపాయే. మాంచి రుచికరమైన బిర్యానీ తిన్న రూపాయే. ఉత్త పప్పన్నం తిన్నా రూపాయే. అది రాజు ఆజ్ఞ. ఎక్కువకు అమ్మినా తక్కువకు అమ్మినా శిక్ష ఖాయం. అది చూసి శిష్యుడు చానా సంబరపడ్డాడు.

ఆహా... ఇంత తక్కువకు ఏ దేశంలో కూడా ఏమీ దొరకదు. మనము ఇక్కన్నే వుండిపోదాం. హాయిగా కాలుమీద కాలేసుకుని కులాసాగా బతకొచ్చు అన్నాడు.

కానీ గురువు దానికి ఒప్పుకోలేదు. ఒరేయ్... ఇది పిచ్చివాళ్ళ రాజ్యం. ఏది ఎటుపోయి ఎటు వస్తుందో ఎవరికీ తెలియదు. ఇక్కడ న్యాయం ధర్మం అంటూ ఒక పద్ధతి ఏమీ ఉండదు. రాజు ఏమి చెబితే అదే వేదం. కాబట్టి ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఈ చోటు వదిలి వెళ్లడం మంచిది అని చెప్పాడు.

కానీ శిష్యుడు అందుకు ఒప్పుకోలేదు. రాకరాక మంచి అవకాశం వచ్చింది. ఎప్పటి నుంచో తినాలి తినాలి అనుకున్నవన్నీ అతి తక్కువ ధరలో అందుబాటులో వున్నాయి. నాకు కావలసినవన్నీ బాగా తిని కోరికలన్నీ తీర్చుకొని వస్తా. అంతవరకు ఇక్కడ నుంచి కదిలేదే లేదు అన్నాడు. సరే నీ కర్మ అంటూ గురువు ఆ రాజ్యం వదిలి వెళ్లిపోయినాడు.

శిష్యుడు అక్కన్నే వుంటూ మూడు పూటలా హాయిగా నచ్చినవన్నీ తింటూ తిరగసాగాగినాడు. పనీపాట లేకపోవడంతో ఆరునెలలు తిరిగేసరికి బాగా లావుగా చిన్న ఏనుగు పిల్ల లెక్క బలిసినాడు.

ఆ రాజ్యంలో ఒక దొంగ వున్నాడు. వాడు ఒక రోజు పెద్ద ధనవంతుని ఇంటికి దొంగతనానికి పోయినాడు. ఆ ఇంటి గోడ చానా ఎత్తుగా వుంది. అదీగాక కట్టించి చానా కాలమయింది. దాంతో అది బాగా పాతబడిపోయింది. వీడు పైకి ఎక్కుతా వుంటే ఆ గోడ కూలి వారి మీదనే పడింది. అది బాగా పెద్ద గోడ కదా... లోపల లావు లావు రాళ్ళు వున్నాయి. అవన్నీ ఆ దొంగ మీద ఒక దానిమీద ఒకటి దబ దబ దబ పడిపోయినాయి. అంతే... వాడు ఉక్కిరిబిక్కిరై గాలి ఆడక వాటి కింద పడి చచ్చి పోయినాడు.

ఆ దొంగకు ఒక కొడుకు వున్నాడు. వాడు జరిగింది తెలుసుకొని రాజు దగ్గరికి పోయినాడు. రాజా.. ఈ లోకంలో ఎవరి వృత్తి వాళ్లు న్యాయంగా చేసుకొని బతుకుతా వున్నారు. మా తాత ముత్తాతల నుంచి దొంగతనం మా వృత్తి. ఈ ఆచారాన్ని ఎంతో కాలం నుండి కష్టపడి కొనసాగిస్తున్నాం. కానీ ఈ ధనవంతుడు ఇంటి గోడ సరిగా కట్టించక పోవడంతో మా నాయన దాని కిందపడి చచ్చి పోయినాడు. మేమింకా చిన్న పిల్లలం. దొంగతనాలు చేయడం సరిగా రాదు. మరి ఇప్పుడు మేము ఎలా బతికేది. కాబట్టి దీనికంతా కారణమైన ఆ ధనవంతునికి తగిన శిక్ష వేసి, మాకు నష్టపరిహారం ఇప్పించండి అని వేడుకున్నాడు.

దానికి రాజు ఆలోచించి నిజమే కదా వీడు చెప్పింది. అరవై నాలుగు కళల్లో చోరకల కూడా ఒకటి అని మన పెద్దలు చెప్పినారు. దాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనందరిదీ. దొంగలే లేకపోతే రాజభటులు సోమరులు అయిపోతారు. ఈ ధనవంతుని వలన అనవసరంగా పాపం ఆ దొంగ చచ్చి పోయినాడు. పోండి పోయి వాన్ని పట్టుకొని ఉరి తీయండి అంటూ సైనికులను పంపించినాడు.

భటులు పోయి ఆ ధనవంతున్ని పట్టుకొని వచ్చినారు. వాడు జరిగిందంతా తెలుసుకొని గడ గడ గడ వణికిపోతా రాజా... ఇందులో నా తప్పేమీ లేదు. ఆ గోడ కట్టించింది నేనే అయినా కట్టింది మన రాజ్యంలో పేరుపొందిన తాపీ మేస్త్రి. వానికి అడిగినంత డబ్బిచ్చాను. అయినా వాడు సరిగా కట్టలేదు. కాబట్టి తప్పంతా వానిదే అన్నాడు.

ఆ మాటకు రాజు నువ్వు చెప్పింది కూడా నిజమేలే. నువ్వు ఎంత ఖర్చు పెట్టినా వాడు సరిగా కట్టకపోతే నువ్వేం చేస్తావ్ అంటూ సైనికుల వంక తిరిగి ... పోండి... పోయి ఆ తాపీమేస్త్రిని పట్టుకొని రండి అన్నాడు. దాంతో ఆ సైనికులు వెతుక్కుంటా పోయి ఆ తాపీ మేస్త్రిని పట్టుకొని వచ్చినారు.

ఆ తాపీమేస్త్రి జరిగిందంతా విని రాజా... ఆ గడనే కాదు ఆ ఇండ్లు కూడా నేను కట్టిందే. కానీ ఎన్ని రోజులైనా ఇంటిలో ఒక్క ఇటుక కూడా కదల్లేదు. కానీ సరిగ్గా ఆ గోడ కట్టే సమయంలో మన సైనిక అధికారి రోజూ రెండు పూటలా అటువైపు వస్తుండేవాడు. ఆయన గుర్రం మీద వచ్చేటప్పుడు, పోయేటప్పుడు ప్రతి ఒక్కరూ గౌరవంగా లేచి నిలబడాలి. నిలబడక పోతే వెంట వచ్చే భటులు కొరడాలతో కొడతారు. దాంతో నేను భయంతో ఎప్పుడూ ఆ దారి వంకే చూస్తూ ఆ గోడ సరిగా కట్టలేక పోయాను. కాబట్టి తప్పంతా ఆ సైనిక అధికారిదే అన్నాడు.

ఆ మాటలకు రాజు నువ్వు చెప్పింది కూడా నిజమేలే. అయినా ఆ సైనిక అధికారి రోజుకొక వీధిలో తిరగుతూ ప్రజల బాగోగులు చూసుకోవాలి గానీ ప్రతి రోజూ ఒకే దారిలో తిరిగితే ఎలా. పోండి పోయి వాన్ని పట్టుకొని వచ్చి ఉరి తియ్యండి అన్నాడు. దాంతో భటులు పోయి సైనికాధికారిని పట్టుకొచ్చినారు.

ఆ సైనికాధికారి జరిగిందంతా విని రాజా... నేను రోజూ ఆ దారిలో అదేపనిగా కొద్ది రోజులు నడిచినాను కానీ తప్పు నాది కాదు. ఎందుకంటే ఆ వీధిలో ఒక బంగారు హారాలు తయారుచేసే కంసాలి వున్నాడు. నా చిన్న కూతురి కోసమని అతను అడిగినంత ధనమిచ్చి ఒక అందమైన హారం చేయమన్నాను. వాడు సరేనని సరిగ్గా వారం రోజుల్లో చేసి చేతిలో పెడతానని మాటిచ్చి ... ఆ తరువాత ఆ హారం చేయకుండా రేపు ఎల్లుండి అంటూ పది రోజుల పాటు అదేపనిగా తిప్పించుకున్నాడు. కాబట్టి నాతో అలా తిప్పించుకున్న కంసాలిదే తప్పు కానీ నాది కాదు అన్నాడు.

దానికి రాజు అవునులే ఇస్తానని చెప్పి ఇవ్వకుంటే నువ్వు మాత్రం ఏం చేస్తావ్. మాటమీద నిలబడని కంసాలిదే ఈ తప్పంతా అంటూ సైనికుల వంక తిరిగి పోండి... పోయి ఆ కంసాలిని పట్టుకొని రాపోండి అన్నాడు. దాంతో వాళ్లు పోయి కంసాలిని వెతికి పట్టుకొచ్చినారు.

ఆ కంసాలి జరిగిందంతా విని రాజా మాట మీద నిలబడకపోవడం నా తప్పే. కానీ నేను కావాలని అలా చేయలేదు. నేను బాడుగకు వుంటున్న ఇంటి యజమాని తన కూతురి పెళ్లికి నగలు చేయడం కోసం నన్ను పిలిపించినాడు. అందరికన్నా ముందు తనకే నగలు చేసి ఇవ్వాలని లేకుంటే అంగడి ఖాళీచేసి పోవాలని బెదిరించినాడు. సైన్యాధికారి హారం పూర్తయిన తర్వాత మీ నగలు చేస్తానన్న ఒప్పుకోలేదు. దాంతో ఏమీ చేయలేక ఇచ్చిన మాట తప్పి రేపు ఎల్లుండి అంటూ తప్పించుకున్నాను. కాబట్టి నేను అలా మాట తప్పడానికి కారణం మా ఇంటి యజమానే. కానీ ఆయన చచ్చిపోయి ఇప్పటికి పది సంవత్సరాలయ్యింది అన్నాడు.

దానికి రాజు ఆయన చచ్చిపోతేనేమి. కొడుకు వున్నాడు కదా. ఆస్తులు మాత్రమే కాదు అప్పులు శిక్షలు కూడా తీసుకోవాలి కొడుకంటే. పోండి... పోయి వాన్ని పట్టుకొని రాపోండి అన్నాడు దాంతో వాళ్లు పోయి కంసాలి ఇంటి యజమాని కొడుకును పట్టుకొచ్చినారు.

వాడు నాకే పాపము తెలీదు. నన్ను వదిలెయ్యండి అంటూ కిందామీద పడి మొత్తుకుంటున్నాడు. ఐనా ఏమీ పట్టించుకోకుండా వాన్ని ఉరికంబం దగ్గరికి తీసుకెళ్లినారు. కానీ ఉరి వెయ్యలేక పోయినారు. ఎందుకంటే వాడు ఆ రాజ్యంలో అందరికన్నా సన్నగా వున్నాడు. ఎంత సన్నగా అంటే వాని మెడకు ఉరితాడు పట్టలేదు.

ఉరి తాడు ఎంత లావుగా వున్న వాళ్ళనైనా సరే మోయడానికి వీలుగా చానా లావుగా బలంగా తయారు చేసినారు. దాంతో అది దగ్గరికి లాగినప్పుడు మధ్యలో కొంచెం ఖాళీ స్థలం వస్తుంది. వాని మెడ ఎంత సన్నగా వుందంటే ఆ తాడులో వాని మెడ బిగుసుకోవడం లేదు. దాంతో సైనికులు సక్కగా రాజు దగ్గరికి పోయి జరిగిందంతా చెప్పినారు.

దానికి రాజు అలాగా... అయితే మన రాజ్యంలో అందరికంటే సన్నగా వున్న వీని బదులుగా అందరికన్నా లావుగా వున్న వాన్ని వెతికి తెచ్చి వురెయ్యండి సరిపోతుంది అన్నాడు.

దాంతో సైనికులు రాజ్యంలో అందరికన్నా లావుగా వున్న వానికోసం వెతకడం మొదలు పెట్టినారు. అలా వెతుకుతా పోతావుంటే వాళ్లకు ఈ శిష్యుడు కనబన్నాడు. వాడు రోజు బాగా తినీ తినీ చిన్న ఏనుగు పిల్లంత బలిసినాడు కదా. దాంతో వాన్ని పట్టుకొనిపోయి రాజు ముందు నిలబెట్టినారు. వాడు కిందా మీదా పడి ఏడ్చినా, నేను ఏ తప్పూ చేయలేదు నన్ను వదిలెయ్యండి అని నెత్తినోరూ కొట్టుకున్నా రాజు పట్టించుకోలేదు. తరువాత రోజు ఉదయం ఐదు గంటలకి ఉరి తియ్యమని ఆజ్ఞాపించినాడు.

అప్పుడు ఆ శిష్యునికి పిచ్చివాని పరిపాలనలో ఒక్క క్షణం కూడా ఉండకూడదు. ఎప్పుడు ఏది ఎట్లా తిరిగి ఎవరి మీదకు వస్తుందో ఆ దేవుడు కూడా చెప్పలేడు అంటూ తన గురువు చెప్పిన మాట గుర్తుకు వచ్చింది. కుమిలి కుమిలి ఏడుస్తా... గురుదేవా నీ మాట విననందుకు నాకు తగిన శాస్తి జరిగింది. నన్ను మన్నించు. నువ్వే నన్ను ఎలాగైనా కాపాడాలి అని కళ్ళ నీళ్ళు పెట్టుకున్నాడు.

ఆ గురువు అందరిలాగా మామూలు వాడు కాదు. చానా మహిమలు వున్నవాడు. శిష్యుడు పడుతున్న బాధను దివ్యదృష్టితో గ్రహించి మరుక్షణంలో అక్కడికి వచ్చినాడు. రాజు ముందుకు పోయి రాజా... వీడు నా శిష్యుడు. వీడు తప్పు చేసినా ఒప్పు చేసినా అది గురువునైన నాకే చెందుతుంది. కాబట్టి వీని బదులుగా నాకు రేపు ఉదయం ఐదు గంటలకు ఉరి వెయ్యండి. ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకూడదు. ఇంత మంచి అవకాశం మరలా నాకు ఎప్పటికీ రాదు అంటూ బ్రతిమాలాడుకున్నాడు.

అది చూసి రాజు ఆశ్చర్యపోయినాడు. ఎవరు చూసినా నన్ను వదిలెయ్యి , నన్ను చంపొద్దు అని వేడుకుంటాడరు గానీ, ఈ గురువేంది నన్ను ఉరి వెయ్యమని వెంట పడుతున్నాడు. ఇందులో ఖచ్చితంగా ఏదో మతలబు వుంది అనుకొని గురువును పక్కకు పిలుచుకొని పోయి... మహాత్మా... మీరు ఇంతలా మీకే ఉరి వెయ్యమని పట్టు పట్టడానికి కారణమేమి. నిజం చెప్పండి. మహాత్ములు చేసే ప్రతి పనిలోనూ ఏదో గొప్ప అంతరార్థం ఉంటుంది అంటారు పెద్దలు అని వేడుకున్నాడు. అప్పుడా గురువు ఏమీ లేదు రాజా... రేపు ఐదు గంటలకు దివ్యమైన ముహూర్తం వుంది. వెయ్యేళ్లకు ఒకసారి మాత్రమే అలాంటి అద్భుతమైన ముహూర్తం వస్తుంది. ఆరోజు ఎవరినైతే ఉరి వేస్తారో... వాళ్లు తరువాత జన్మలో ఈ చుట్టుపక్కల రాజ్యాలన్నింటికీ చక్రవర్తిగా పుడతారు అని చెప్పినాడు.

దాంతో రాజు ఆలోచనలో పడినాడు. ఆయనకు చక్రవర్తి కావాలని ఎప్పటి నుంచో ఆశ. కానీ ఇప్పుడు ఉన్నటువంటి చక్రవర్తి చానా బలవంతుడు. అతన్ని జయించడం ఎవరితరము కాదు. దాంతో ఏమీ చేయలేక అతనికి పన్ను కడుతూ సామంతునిగా వుంటున్నాడు. మనసులో కోరికను చంపుకున్నాడు. రాజు బాగా ఆలోచించినాడు. ఐతే

నాలాంటి రాజు చక్రవర్తి కావాలి గానీ ఇలా దారినపోయే సన్యాసులంతా చక్రవర్తులు ఐతే ఎలా అనుకొని వెంటనే మంత్రిని పిలిచి... ఓ మహా మంత్రీ... మారు మాట్లాడకుండా ఆ గురుశిష్యులు ఇద్దరిని వదిలేసి వాళ్ల బదులుగా రేపు ఉదయం ఐదు గంటలకు నన్ను ఉరి తియ్యండి అని ఆజ్ఞాపించినాడు. మహామంత్రి రాజు చెప్పినట్లే తరువాత రోజు ఉదయమే ఆ పిచ్చి రాజును ఉరి తీసినాడు. అట్లా ఆ రాజ్యానికి పట్టిన పీడ వదిలి పోయినందుకు ప్రజలంతా చాలా సంతోషించి ఆ గురువును మెచ్చుకొన్నారు.

**డా.ఎం.హరికిషన్-కర్నూలు-9441032212**

## ఆన్‌లైన్ మోసాలపై అవగాహన సదస్సు



**చోడవరం, (విశాఖ సమాచారమ్):-** చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్థానిక సీఐ అప్పలరాజు మరియు గాంధీ గ్రామం మహిళా పోలీస్ ఆర్ కే ఆర్ శిరీష ఆధ్వర్యంలో అవగాహన సదస్సు మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అవగాహన సదస్సు లో బాల్య వివాహ చట్టాలు మరియు హెల్ప్‌లైన్ నంబర్,మోటారు వాహనాల సవరించిన జరిమానా రుసుము మరియు మైనర్ డ్రైవింగ్ దుష్ప్రభావాల మరియు శిక్షలు,లింగ సమానత్వం మరియు మహిళా హక్కులు, ఆన్‌లైన్ మోసాలు,మొబైల్‌లను అధికంగా ఉపయోగించడం వల్ల కలిగే నష్టాలు,

మంచి ప్రవర్తన మరియు లక్ష్య ఆధారిత విద్య యొక్క ప్రాముఖ్యత గురుంచి వివరించారు.అనంతరం లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడంలో మరియు పితృస్వామ్య నిబంధనలను సవాలు చేయడంలో పురుషుల ప్రమేయం యొక్క ఆవశ్యకత పై వ్యాస రచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులు, సి.ఐ అప్పలరాజు,మహిళా పోలీస్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని వినతి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):-** అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకువేలి ఎమ్.ఈ. ఓ ఆఫీస్ లో సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు శానిటేషన్ కార్మికుల ధర్నా సీఐటీయూ మండల కార్యదర్శి జన్ని భగత్ రామ్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు శానిటేషన్ వర్కర్ ల కు కనీస వేతనం 26000/- ఇవ్వాలి ప్రస్తుతం ఇస్తున్న వేతనాలు ఒకటో తేదికి అందించాలి. వంట చేయడానికి గ్యాస్ సిలెండరు వంట సరుకులు ప్రభుత్వమే అందించాలి. పెరుగు తున్న ధరలకు అనుగుణంగా వంట సామాన్లు బిల్లులు పెంచాలి. కార్మికులకు పీఫ్, ఈ ఎస్.ఐ సదుపాయాలు కల్పించాలి. అని అన్నారు. అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం ఎమ్.ఈ.ఓ గారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల సెక్రటరీ గత్తుం బుజ్జి బాబు మధ్యాహ్న భోజన కార్మికులు పి.దామోదర్ జె రాము జి చిట్టి జె సుమిత్ర పి లక్ష్మి టి మంగ్లీ కార్మికులు పాల్గొన్నారు

## పరదేశిమాంబ జాతర గోడ పత్రికను ఆవిష్కరించిన... స్థానిక నాయకులు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** పరవాడ మండలం తానాం గ్రామంలో ఈనెల 9, 10, 11 తేదీలలో జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ పరదేశిమాంబ అమ్మవారి జాతర గోడ పత్రికను మంగళవారం మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ, మాజీ జెపిటీసీ పైల జగన్నాథరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైల రామారావు, మాజీ పాల సొసైటీ అధ్యక్షులు గోరుపుటి కన్నం నాయుడు, గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్స్ గోరుపోటి సన్యాసిరావు,రొంగల అప్పారావు, రొంగల సన్యాసిరావు, పైల జానకిరావు,వర్రి వెంకటరమణ, వర్రి పరదేశినాయుడు (జనసేన), బెల్లాల విస్వేశ్వరరావు, గోరుపోటి ముత్యాల నాయుడు, పైల ఈశ్వరావు, పైల వెంకటరావు, పైలాసతిబాబు,చీపురుపల్లి సన్యాసిరావు,పైల ముని,కె రవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతపై సంతకాల సేకరణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఉమెన్ ఎంపవర్మెంట్ గూర్చి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, ఇతర జిల్లా అధికారులు సంతకాలు చేశారు.

అదేవిధంగా సాయంత్రం స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల నుండి కలెక్టర్ ఆఫీస్ జంక్షన్ వరకు ఐసిడిఎస్ పీడీ సూర్యలక్ష్మి ఆధ్వర్యంలో సిడిపిఓలు సూపర్వైజర్లు బాలికలు కలిసి ఉమెన్ ఎంపవర్మెంట్ పై క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.

# కరడుగట్టిన ఇద్దరు నేరస్థుల అరెస్టు



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):-** పలు కేసులతో సంబంధం ఉన్న కరడుగట్టిన నేరస్థులు ఇద్దరిని నర్సీపట్నం పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక డీఎస్పీ పి. శ్రీనివాసరావు స్థానిక పట్టణ పోలీసు స్టేషన్లో వీరిని మీడియా ముందు ప్రవేశపెట్టారు.నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న గంజాయి,బంగారు ఆభరణాలు, మారణాయుధాలను ప్రదర్శించారు. డీఎస్పీ కథనం ప్రకారం విశాఖపట్నం జిల్లా పెదగంట్యాడకు చెందిన రౌతు.మల్లేశు (45) నర్సీపట్నం ఎస్సీ కాలనీలో ఉంటున్నాడు. ఇతడితోపాటు నర్సీపట్నం మండలం కె. లక్ష్మీపురానికి చెందిన గెడ్డం రామ్ నవీన్ (25)ఏజెన్సీ నుంచి గంజాయి తెచ్చి విక్రయిస్తుంటారు.వీరిద్దరు గంజాయి రవాణాతోపాటు చాలా కాలంగా పలు నేరాలకు పాల్పడుతూ అందరినీ భయాందోళనలకు గురి చేస్తున్నారు. వీరిలో మల్లేసుపై వందకు పైగా కేసులున్నాయి. కొన్నింటిలో ఏళ్ల తరబడి జైలు జీవితం అనుభవించాడు. అతడిపై కోర్టులో 66 కేసులు విచారణలో ఉన్నాయి. పట్టుకునేందుకు వచ్చే పోలీసులపైనే హత్యాయత్నానికి పాల్పడే నేరప్రవృత్తి కలిగిన వ్యక్తి. బీటెక్ చదువుతున్న ఇతడి ఇద్దరు కొడుకులకూ హత్య కేసులతో సంబంధాలు ఉన్నాయి అని తెలిపారు.

రామనవీన్ పై గంజాయి రవాణా సహా మూడు కేసులు ఉన్నాయి. ఇటీవల వీరిద్దరూ కలిసి వీరు నర్సీపట్నం ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేయడం, ఇంట్లోకి చొరబడి స్కూటీ దహనం చేయడంలో ప్రధాన పాత్ర పోషించారు.ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## "నవరత్న హోదాను పొందిన రైల్వే శాఖ అనుబంధ సంస్థలకు అభినందన"



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఇండియన్ రైల్వేస్ ఫైనాన్స్ కమిటీ, ఐ.ఆర్.సి.టీ.సి. సంస్థలు 2025వ సంవత్సరం నవరత్న హోదాను సాధించడం అభినందనీయం అని రైల్వేస్ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ అన్నారు.గత 2014-2024 సంవత్సరాల మధ్య భారత రైల్వే శాఖ కు చెందిన ఐదు అనుబంధ సంస్థలు ఈ నవరత్న హోదాను పొందాయని, 2025వ సంవత్సరంలో ఇండియన్ రైల్వేస్ ఫైనాన్స్ కమిటీ, ఐ.ఆర్.సి.టీ.సి. సంస్థలు నవరత్న హోదాను సాధించడం గర్వించ దగిన అంశమని, డాక్టర్ సి.ఎం. రమేష్ తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పలు రైల్వే స్టేషన్లను 'అమృత్ భారత్' పథకం కింద అభివృద్ధి చేపట్టి, రైల్వే స్టేషన్ల రూపు రేఖలు పూర్తిగా మార్చి, అత్యాధునికహంగులతోకొత్తగాతీర్చిదిద ద్దుతున్నదనే విషయం తెలిసిందే అని, దేశంలో బుల్లెట్ ట్రైన్ కూడాత్వరలో పట్టాలెక్కుతుందని, భారతీయ రైల్వే సంస్థ గణనీయమైన పురోగతి సాధిస్తుందని, ఎంపీ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన ఐ.ఆర్.సి.టీ.సి. వంటి సంస్థల వార్షిక టర్నోవర్ ను వేల కోట్లకు తీసుకు వెళ్లిన ఘనత, భారతీయ రైల్వే వ్యవస్థను బలోపేతం చేశారనడానికి ఈ నవరత్న హోదా నిదర్శనం అని, సి.ఎం.రమేష్ అన్నారు.నవరత్న హోదాను సాధించడం ద్వారా రైల్వే అనుబంధ సంస్థలు బలోపేతం కావడమేగాక, దేశవ్యాప్తంగా రైల్వే ప్రయాణీకులకు ఉపయోగపడేలా వేగవంతమైన నిర్ణయాలను తీసుకోవడం, ఆర్థిక పరమైన స్వయం ప్రతిపత్తి ఈ సంస్థలకు లభిస్తాయని రమేష్ తెలిపారు.

భారతీయ రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ కు, రైల్వే శాఖ అనుబంధ సంస్థల అధికారులకు, ఉద్యోగులకు ఈ సందర్భంగా సి.ఎం. రమేష్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## ప్రతీ రైతు ఐడీ సకాలంలో జనరేట్ చేసుకోవాలి

**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):-** దేవరపల్లి మండలంలో ఉన్న రైతులందరికీ ముఖ్య విజ్ఞప్తి మీ అందరికీ తెలుసు ఫిబ్రవరి మొదటి వారం నుండి మన స్టేట్ గవర్నమెంట్ మరియు సెంట్రల్ గవర్నమెంట్ కలిపి ప్రతి రైతుకి ఒక ఐడి కార్డ్ జనరేట్ చేయాలి వాళ్ల తాలూకా డీటెయిల్స్ అంటే భూమి వివరాలు అన్ని అందులో ఉంటాయి మరియు వ్యవసాయనికి సంబందించిన ప్రభుత్వ పథకాలు కూడా ఫార్మర్ రిజిస్ట్రీ ద్వార అమలు అవటం జరుగుతుంది మన ఆంధ్రప్రదేశ్ స్టేట్ వరకు దీనిని ఒక్క రైతు సేవా కేంద్రాల్లో మాత్రమే చేయాలని చెప్పి తెలియజేయడమైనది రైతు సేవ కేంద్రాల్లో తప్ప ఇంకెక్కడ కూడా ఈ ఫార్మర్ రిజిస్ట్రీ అనేది చేయడం అవ్వదు. కాబట్టి ఇది గమనించగలరు. మన దేవరపల్లి మండలానికి సంబంధించి పదివేల మంది వరకు పిఎం కిసాన్ పథకంలో ఎలిజిబిలిటీ ఉంటే ఇప్పటి వరకు 5200 మంది మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది ఇంకా కూడా 4, 800 మంది వరకు ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి జనరేషన్ లో పాలు పంచుకోలేదు. రైతు సేవ కేంద్రం అసిస్టెంట్లు వాళ్లకు సంప్రదించినప్పుడు మాకు మొన్న సెంట్రల్ గవర్నమెంట్ పీఎం కిసాన్ అమౌంట్ జమ అయింది అయినా మేము చేయించుకోవాలా? ఇంకా చేస్తున్నారా? ఎప్పుడు వరకు చేస్తారు? ఇలాగ రకరకాల ప్రశ్నలు వారిని వేయడం జరుగుతుంది. కాబట్టి దయచేసి గమనించవలసినది ఏంటంటే ఇచ్చిన 15 రోజుల్లో మొత్తం పదివేల మందిని చేయడం సాధ్యం కాదు కాబట్టి ప్రభుత్వ టైం లిమిట్స్ అనేది పెట్టడం జరిగింది ఫిబ్రవరి 28వ తారీకు లోపు 50% కంప్లీట్ చేయమన్నారు దానికి తగ్గట్టుగా మన మండలం కంప్లీట్ చేయడమైనది మిగిలిన 50% కూడా ఈనెల 15 తారీకు లోపు కంప్లీట్ చేయమని చెప్పడం జరిగింది. ఇప్పుడు అమౌంట్ పడిన వాళ్ళు కూడా ఈ ఐడి గాని చేసుకోకపోతే నెక్స్ ఇన్స్టాల్మెంట్ పడలేనప్పుడు అందరూ ఆఫీసులకు తిరగడం జరుగు తుంది కావున ఇది ప్రత్యేకంగా గమనించగలరు. భూమి ఉన్న ప్రతి రైతు కూడా ఐడి జనరేట్ చేసుకోవాలి స్టేట్ అండ్ సెంట్రల్ గవర్నమెంట్ కి సంబంధించిన ప్రతి పథకము కూడా దీని ద్వారానే అమలవుతుందని మీరు గమనించగలరు. దయచేసి ఇంకా రిజిస్ట్రేషన్ చేసుకోలేని రైతులు ఎవరైనా ఉన్నా పక్క గ్రామాల్లో ఉన్న వేరే గ్రామాల్లో ఉన్నా సరే కూడా వెంటనే మీ రైతు సేవ కేంద్రం అగ్రికల్చర్ అసిస్టెంట్ నీ సంప్రదించి సకాలంలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఐడి జనరేట్ అయ్యేటట్టు చూసుకోవాల్సిందిగా మరీ మరీ రిక్వెస్ట్ చేయడం జరుగుతుంది.

## ఘనంగా శ్రీ శ్రీ పోలమాంబ అమ్మవారి పండుగ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** పరవాడ మండలం ఈ బోనంగి గ్రామ దేవత శ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి పండగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు సోదరులు పంచకర్ల ప్రసాద్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వీరితోపాటు పరవాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న ఈ. బోనంగి సర్పంచ్ , పరవాడ మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాస్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు, మాజీ వైయస్ సర్పంచ్ మేడిశెట్టి అప్పారావు, వెన్నెల నరసింగరావు, పంచకర్ల మణికంఠ, బొండా శ్రీనివాసరావు, కోమటి కరుణ్ కుమార్, కోమటి నాగేష్,మేడిశెట్టి బాలాజీ నాయుడు, వర్రి పరదేశి నాయుడు, దోమురోతి నర్సింగరావు, దామురోతి నాగేశ్వరరావు, చందక కృష్ణ, గొల్లవిల్లి గంగరాజు,ఇరోతి రమేష్,సాలాపు అమర్, బుగిడి రామ్ కుమార్, గంట శ్రీను, కోమటి మురళి, కోమటి శ్రీను అమ్మవారి దర్శనం చేసుకున్నారు

## కత్తితో భార్యపై దాడి.. భర్తకు రిమాండ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విశాఖ జిల్లా పశ్చిమ నియోజక వర్గం పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం దుర్గా నగర్ గ్రామం లో భార్యపై అనుమానంతో భర్త కత్తితో దాడి చేశాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి గత సంవత్సరం నుంచి విభేదాలతో భార్యాభర్తలిద్దరూ వేరువేరుగా ఉంటున్నారని, ఆదివారం రాత్రి ఆమె భర్త ఇంటికి వచ్చి వాగ్వాదానికి దిగాడని ఇద్దరి మధ్య జరిగిన వాదనలో కత్తితో దాడి చేశారని తెలిపారు. స్థానికులు సహాయంతో గాయాలైన సరస్వతి (34)కి సమీపనున్న సెంటెన్స్ హాస్పిటల్ లో జాయిన్ చేసి పోలీస్ వారికి సోమవారం సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు మల్కాపురం పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ ఎస్ విద్యాసాగర్. అనంతరం ఆయన మాట్లాడుతూ భార్య భర్తలు ఒకరినొకరు అర్థం చేసుకోవాలి తప్ప వైవాహిక జీవితంలో తప్పొప్పులను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లాలి తప్ప చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదని మందలించారు. భార్యపై దాడి చేసిన భర్త మురళికి (38) సోమవారం సాయంత్రం రిమాండ్ కి పంపడం జరిగిందని ఆయన తెలిపారు.

## జలవనరుల అభివృద్ధికి ప్రతిపాదనలు

### అధికారులకు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశం




**పార్వతీపురం/సాలూరు, (విశాఖ సమాచారమ్):-** జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం ముందుగా జలవనరుల పథకాలపై సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ నిర్వహించారు. జలవనరుల అభివృద్ధికి ప్రతిపాదనలను కోరిన కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలన్నారు. చెరువుల పునరుద్ధరణ, చెక్ డ్యామ్ లకు ప్రతిపాదనలు ఇవ్వాలని ఆదేశించిన కలెక్టర్. అలాగే సోలార్ ప్లాంట్, కార్తీకవనాల ఏర్పాటుకు భూములను గుర్తించాలని ఆదేశించారు. తోటపల్లి, వెంగలరాయపురం వద్ద సాగర్ పార్కుల ఏర్పాటుకు అంచనాలను రూపొందించాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో పాల్గొన్న జలవనరుల శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ ఆర్. అప్పల నాయుడు, భూగర్భ జలవనరుల శాఖ అధికారి ఏ. రాజశేఖర్ రెడ్డి, పలు రిజర్వాయర్ల పర్యవేక్షక, ఉప కార్య నిర్వాహకదికారి రాఘు నాయుడు సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్లు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

## పరవాడ పైడిమాంబ అమ్మవారి జాతర గోడపత్రిక ఆవిష్కరణ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి జిల్లా మండల కేంద్రం పరవాడలో ఈ నెల 9,10,11 తేదీల్లో జరగబోవు గ్రామ దేవత శ్రీ పైడిమాంబ అమ్మవారి జాతర గోడ పత్రికను మంగళవారం పైడిమాంబ అమ్మవారి ఆలయం వద్ద స్థానిక నాయకులు ఆవిష్కరించారు.గోడ పత్రిక ఆవిష్కరణలో సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు, రాష్ట్ర సిఈసి సభ్యులు పైల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు, తెదేపా సీనియర్ నాయకులు పైల సన్యాసిరావు మాస్టారు, ఉప సర్పంచ్ బండారు రామారావు,పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాసరావు,ఆర్ఇసియస్ మాజీ చైర్మన్ చల్లా కనకారావు, తెదేపా జిల్లా సాంస్కృతిక విభాగం అధికార ప్రతినిధి పైల రామచంద్రరావు,ఊరచెరువు ఆయ కట్టుదారుల సంఘం అధ్యక్షులు సిరిపురపు అయ్యబాబు, భాజపా నాయకులు కూండ్రపు సోమునాయుడు, వార్డు మెంబర్లు పోతల అప్పలనాయుడు, పైల సత్యవేణి అప్పల నాయుడు, చుక్క వెంకటలక్ష్మి రాంబాబు, పాల సంఘం మాజీ అధ్యక్షులు కూండ్రపు చినబాబు, చీపురుపల్లి సన్యాసిరావు,పైల పోతినాయుడు, బండారు రాజు,చుక్క గోపి, రెడ్డి వెంకునాయుడు,బొద్దపు అయ్యబాబు,పైల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హెచ్చరిక బోర్డు తొలగించి.. భవన నిర్మాణ పనులు.. రెవెన్యూ అధికారులు మద్దతు!



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పెదముసిడివాడ పంచాయతీలో సర్వే నెంబర్ 152లో గెడ్డ వాగును ఆక్రమించి, ప్రభుత్వ హెచ్చరిక బోర్డు సైతం తొలగించి, రెవెన్యూ అధికారులు కూడా మద్దతుతో భవన నిర్మాణ పనులు చేపట్టారని అక్కడ ప్రజలు వాపోతున్నారు. గతంలో దీనిపై స్పందనలో పిర్యాదు చేయగా అప్పటి రెవిన్యూ సిబ్బంది హడావడిగా హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. దీంతో అక్రమార్కులు కొంతకాలం పనులు నిలిపేశారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన రెవిన్యూ సిబ్బంది సహకరించడంతో అదే అక్రమార్కులు తిరిగి గెడ్డ వాగులోని చక్కగా నిర్మాణ పనులు జరుపుతున్నారు. పైగా ఈ గెడ్డ వాగు ఆక్రమణపై అటు జిల్లా కలెక్టరేట్ లోను, సిసిఎల్ లోనూ ఫిర్యాదులు ఉన్నప్పటి రెవెన్యూ అధికారుల పనితీరు మార్పు రాలేదు, పైగా అక్రమాలకు వత్తాసు పలుకుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పరవాడ రెవెన్యూ అధికారులు మొద్దు నిద్ర వీడి ఈ గెడ్డ అక్రమణను అడ్డుకొని ప్రభుత్వాస్థులను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. వారు స్పందించని పక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు గ్రామస్తులు సిద్ధమవుతున్నారని తెలిసింది.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం



దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):- మండలంలో ఈనెల 4వ తేదీ నుండి 31 తేది వరకు మండలంలో 27 పంచాయతీల్లో కేక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, నాలుగు నెలలు వయసు పైబడిన పశువులకు ఈ టీకాలు వేయించాలని,లేదంటే పశువులు కాళ్ళ పైన, మూతి పైన, పుండ్లుపుట్టి పశువులు నీరసించి చనిపోయే ప్రమాదం ఉందని,పశు వైద్యాధికారిణి డాక్టర్ మంజూషారాణి పత్రికా సోదరులతో తెలియజేశారు.ఒకవేళ రైతులు అశ్రద్ధ చేసినట్లయితే మందులు వాడటం వలన ఆరోగం నయం కావడానికి చాలా రోజులు పడుతుందని, అందువల్ల రైతులు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసే ఈ టీకాలను వినియోగించుకొవాలని, అలాగే,ప్రతి సచివాలయంలో ఉండే వెటర్నరీ అసిస్టెంట్లు రైతులకు ఈ కార్యక్రమం పై అవగాహన కలిగించి, తమ వంతు బాధ్యతగా తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# పదవ తరగతి విద్యార్థులకు స్టేషనరీ వితరణ



కొయ్యూరు, (విశాఖ సమాచారమ్):- విద్యార్థులు అందరూ పదవతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి పభుత్వం కల్పిస్తున్న అవకాశాలు అందిపుచ్చుకొని ఉన్నత చదువులు చదవాలని వైయస్సార్ టి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తడబరికి సురేష్ కుమార్ ఆకాంక్షించారు. మంగళవారం మండలంలోని డౌనూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జడ్పీటీసీ వారా నూకరాజు తో కలిసి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి వారం నూకరాజు మాట్లాడుతూ విద్యార్థులు మనస్సు ప్రశాంతంగా వుంచుకొని ప్రతీ సబ్జెక్ట్ పై దృష్టి కేంద్రీకరించి పరీక్షలు రాసి మంచి మార్కులతో విజయం సాధించాలని అలాగే పాఠశాల కు, తల్లీ, దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రభుదాస్, ఉపాధ్యాయులు జలుమూరి గిరిబాబు, రామకృష్ణ ,వార్డెన్ హరిదేవ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పించన్ల పంపిణీలో జిల్లా ప్రధమ స్థానం

## అభినందించిన కలెక్టర్



జి.మాడుగుల/పాడేరు, (విశాఖ సమాచారమ్):- పించన్ల పంపిణీలో జిల్లా మళ్ళీ ప్రధమ స్థానం సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులను అభినందించారు. జిల్లాలో 1,22,907 మంది లబ్ధిదారులకు పించన్లు విడుదల కాగా 1,21,453 మందికి పంపిణీ చేసి 98.82 శాతం పంపిణీతో అల్లూరి సీతారామ రాజు జిల్లా ప్రధమ స్థానంలో నిలిచింది. గత ఆరు నెలలుగా వరుసగా మొదటి స్థానం సాధిస్తూ వస్తున్నా జిల్లా ఈ సారి ఏడవ సారి కూడా మొదటి స్థానం సాధించడం పట్ల లబ్ధిదారులు, పించన్ పంపిణీ దారులు ఆనందం వ్యక్త పరుస్తున్నారు. మొదటి రోజైన మార్చ్ ఒకటవ తేదీనాడే రాత్రి 08.30 గంటల సమయానికి జిల్లా వ్యాప్తంగా 95.33 శాతం మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన సచివాలయ సిబ్బంది ప్రజల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా పించన్ల పంపిణీని నిరంతరం పర్యవేక్షించిన డిఆర్డిఎ పిడి వి. మురళిని కలెక్టర్ అభినందించారు. క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన ఎంపిడిఓలను, క్షేత్ర స్థాయిలో ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి సకాలంలో లబ్ధిదారులకు పించన్లు పంపిణీ చేసిన సచివాలయ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తిని ప్రతి నెలా కొనసాగించి జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టాలని సంబంధిత సిబ్బందిని, అధికారులను కలెక్టర్ విజ్ఞప్తి చేసారు.కాగా జిల్లాలో దేవీపట్నం మండలం 99.34 శాతం పంపిణీ చేసి మొదటి స్థానం సాధించగా, జి.కె వీధి మండలం 99.23 శాతం పంపిణీ తో రెండవ స్థానం, ముంచింగి పుట్టు మండలం 99.20 శాతంతో మూడవ స్థానంలో నిలిచాయి. ఏటపాక మండలంలో 98.06 శాతం పించన్లు పంపిణీ చేసి ఆఖరి 22వ స్థానంలో నిలిచింది. దేవీపట్నం మండలంలో 4267 మంది లబ్ధిదారులకు పించన్లు విడుదల కాగా 4239 మంది లబ్ధిదారులకు పంపిణీ జరిగింది. అదేవిధంగా జికే వీధి మండలంలో 7509 మంది లబ్ధిదారులకు పించన్ విడుదల కాగా 7451 మందికి పంపిణీ జరిగింది. ముంచింగి పుట్టు మండలంలో 6139 మంది లబ్ధిదారులకు పించన్ విడుదల కాగా 6090 మందికి పంపిణీ జరిగింది.

# పట్టభద్రుల అభ్యర్థి రాజశేఖరంను అభినందించిన నాగ జగదీష్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- ఉభయగోదావరి జిల్లాలో పట్టభద్రుల ఎన్నికలలో ఘనవిజయం సాధించిన కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఏలూరు సి ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో స్వీట్స్ తినిపించి సత్కరించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పార్లమెంట్ సభ్యులు పురందేశ్వరి నాయకత్వాన్ని మెచ్చి యువతి యువకులు విద్యావంతులు మేధావులు ఇచ్చిన తీర్పు అభినందనీయమని నాగ జగదీష్ అన్నారు భీమవరం నియోజవర్గానికి పరిశీలికలుగా గత నెల రోజుల నుండి బుద్ధ నాగ జగదీశ్వరరావు వారి బృందం రాజశేఖర్ విజయానికి కృషి చేసిన విషయం విధితమే ఈ అభినందన కార్యక్రమంలో బోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ కన్నూరుపాలెం టీడీపీ నాయకులు వాసు, కన్నూరు లక్ష్మణరావు,టీడీపీ కాండ్రేగుల గోపికృష్ణ పాల్గొన్నారు.

# ఈనెల 22 నుండి 27 వరకు బాలారం బంగారు తల్లి ఉత్సవాలు

## ఆలయ కమిటీ ప్రకటన



కొయ్యూరు, (విశాఖ సమాచారమ్):- ప్రతి ఏటా అత్యంత వైభవంగా, ఆహ్లాదకరంగా నిర్వహించే బాలారం బంగారు తల్లి జాతర మహోత్సవాలను ఈ నెల 22 నుండి 27 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు. అప్పన ఆనంద్ కుమార్. గాదిరాజు లక్ష్మీ రాజ్, బంటు నాగేశ్వరరావు తెలిపారు. విలేకరులతో వారు మాట్లాడుతూ బాలారం, కిష్టారం, కించలి , గ్రామల పెద్దలు యువత ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ దివంగత శ్రీరాములు జ్ఞాపకార్థం ఈ నెల 9నుండి అల్లూరి సీతారామరాజు ప్రీమియర్ లీగ్ పేరుతో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ప్రధమ బహుమతి 20,000 ద్వితీయ బహుమతి 10000 ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈనెల 23న కొయ్యూరు మండలంలోని మొదటిసారిగా ఎడ్ల బండ్లు పోటీలు, 25న ట్రాక్టర్ రివర్స్ పోటీలను 26 ,27, తేదీల్లో వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అయితే క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనే క్రీడాకారులు 9390 21 9346, 9441 243122 ఇతర వివరాలకు పై నంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు.

# వరుస ప్రమాదాలు జరుగుతున్నా కనీసం జాగ్రత్తలు తీసుకోరా!

## హైవే అథారిటీ అధికారులపై ఆగ్రహం చెందిన శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు



జి. మాడుగుల, (విశాఖ సమాచారమ్):- లమ్మసింగి నుండీ వయా జి.మాడుగుల, పాడేరు మీదుగా ఎన్ హెచ్516 ఈ హైవే రోడ్డు పనులు జరుగుతున్న నేపథ్యంలో రోడ్డు పక్కన ఉన్న గ్రామాల్లో దుమ్ము ధూళి పొగతో కూడుకుని రోడ్డు పక్కన గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలు అనారోగ్యానికి గురై మరణాలు చెందుతున్నారు, అలాగే ఒకవైపు అధిక దుమ్ము లేవడం వల్ల వాహనదారులు రోడ్డు కనిపించక నిత్యం చాలా ప్రమాదాలు సంభవిస్తున్నాయి, శాసన సభ్యులు ఈ విషయం పై ఎన్నోసార్లు అధికారులకు అలాగే కాంట్రాక్టర్లకు తెలియ చేసిన కనీసం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు, రోడ్డు పనులు చేస్తూనే ప్రయాణీకులకు రోడ్డు పక్కన ఉన్న గ్రామాలకు రాకపోకలు జరుగుతున్న వాహన దారులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా కనీసం రోడ్లకు నీళ్లు తడిపితే దుమ్ము లెగకుండా ఉండే చర్యలు తీసుకొన్నట్లైతే ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ఉంటాయని అలాగే రోడ్డు పనులు వేగంగా చెయ్యాలని అధికారులకు తెలిపారు, ఈ చర్యలు తీసుకోకపోతే రేపు స్థానిక ప్రజలతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# విశ్వబ్రాహ్మణ కమిటీ ఏర్పాటు

బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం పంచ వృత్తుల సంక్షేమ సొసైటీ రి. నెం. 144/23 జిల్లా కార్యవర్గం ఆదేశాల మేరకు బుచ్చయ్య పేట మండలం విశ్వబ్రాహ్మణ మండల కమిటీ ఏర్పాటు చేయడమైనది. మంగళవారం రాజాం గ్రామ మరిడిమాంబ ఆలయం వద్ద మండల కార్యవర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా. చోడవరం నియోజకవర్గం కన్వీనర్ చుక్కా వెంకట సత్తి రాజు కోకన్వీనర్ పెదపూడి ప్రసాద్ మండల సభ్యులకు సంఘం విధి విధానాలు విశ్వ బ్రాహ్మణులు ఒక ఐక్యతగా ఉండాలని అలాగే మండల కార్యవర్గ సభ్యులు జిల్లా సంఘానికి అనుబంధంగా ఉండాలని తెలిపారు బుచ్చయ్యపేట మండలంలోని గ్రామ సంఘాల సభ్యుల సమక్షంలో కొత్తగా మండల కమిటీని ఎన్నుకోవడం నియమించడం జరిగింది. మండల గౌరవ అధ్యక్షులుగా భీమవరపు శ్రీను, మండల సలహా సభ్యులుగా పంతం రామా రావు, మండల కన్వీనర్ గా కడియం శ్రీనివాస్, మండల కో కన్వీనర్ గా ఎండపల్లి తులసి రావు, మండల ప్రెసిడెంట్‌గా చుక్కా ఆచారి, మండల వైస్ ప్రెసిడెంట్ గా ఎండపల్లి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శిగా చుక్కా లక్ష్మణరావు, మండల సహాయ కార్యదర్శిగా పోలుమూరి ఆనంద్, మండల కోశాధికారిగా పాలవలస భాస్కరరావు, ఏకగ్రీవం గా ఎన్నుకోపడ్డారు. బుచ్చయ్యపేట తురకల పూడి, దిబ్బిడి, కరక, బంగారుమెట్ట. పెద మదిన, గొల్లపాలెం, విజయరామరాజు పేట. చిట్టియపాలెం, గున్నెంపూడి, రాజాం, గౌర్లపాలెం, పెదపూడి అగ్రహారం, గంటికొర్లం, కోయిల పిల్లి, గ్రామ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్ల పైనే దుకాణాలు

## ఇబ్బంది పడుతున్న వాహనాలు



చింతపల్లి, (విశాఖ సమాచారమ్):- చింతపల్లి - నర్సీపట్నం మార్గ మధ్యలోని లోతుగెడ్డ జంక్షన్ , రాజుపాకలు వద్ద వ్యాపార దుకాణాలు రోడ్ల పైనే ఏర్పాటు చేసి అమ్మకాలు సాగిస్తున్నారు.దీంతో వచ్చి పోయే వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది .

ఈ మేరకు చింతపల్లి ,లమ్మసింగి మీదుగా పాడేరు జాతీయ రహదారి(హై వే) పనులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం లోతుగెడ్డ జంక్షన్ లో వారపు సంత కావడంతో ఆర్ అండ్ బి రోడ్ల పైనే దుకాణాలు ఏర్పాటు చేయడం వలన రాకపోకలకు కాస్త అంతరాయం (ట్రాఫిక్ సమస్యలు) కలుగుతోంది. అలాగే రాజుపాకల గ్రామం లో కూడా ఆర్ అండ్ బి రోడ్డుపైనే దుకాణాలు ఏర్పాటు చేయడం వలన కూడా వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది.

# సాల్వియాస్ ఫార్మా యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలి : సిఐటియు



రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):- కార్మికులకు ఇవ్వవలసిన మూడు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని, పరిశ్రమను తెరిపించాలని లేబర్ కమిషనర్ కి సిఐటియు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .రాము మాట్లాడుతూ ఫార్మ పరిశ్రమ అర్థాంతరంగా మూసివేయడంతో 60 మంది కార్మికులు రోడ్డున పడ్డారు, వీరికి ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా చట్ట వ్యతిరేకంగా కంపెనీ మూసివేయడం అన్యాయమని,వీరికి రావాల్సిన మూడు నెలలు బకాయి జీతాలు, చట్ట ప్రకారం రావలసిన అన్ని బకాయిలు ఇవ్వాలని ప్రభుత్వం, లేబర్ అధికారులు స్పందించి పరిశ్రమను తెరిపించి ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగేషు, హరి కార్మికులు పాల్గొన్నారు.

# ఆకులు పట్టుకొని వినూత్న రీతిలో నిరసన



దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):- గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు చెల్లించి వలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మి సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి వెంకన్న డిమాండ్ చేసారు. మంగళవారం దేవరాపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఆకులు పట్టుకొని వినూత్న రీతిలో అందోళన చేసారు,బకాయిలు చేల్లించండి! తిండి అయిన పెట్టండి! అంటూ నినాదాలు చేశారు,గత ఐదు వారాలు నుండి బిల్లులు చేల్లించక పోవడంతో కూలీలు పస్తులు పడుకుంటున్నారని తెలిపారు. చేసిన పనులకు బిల్లులు చేల్లించక పోవడంతో కూలీలు గ్రామాలు వదిలి వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు,కావాలనే నరేంద్ర మోదీ ప్రభుత్వం కూలిలకు సకాలంలో బిల్లులు చేల్లించడం లెదన్నారు, గత మూడు సంవత్సరాలుగా బడ్జెట్లో నిదులకు కోత విదించి మేటిరియల్ చార్జీలు పెంచేసారని తెలిపారు.దీంతో ముందుగా కాంట్రాక్టర్లుకు బిల్లులు ముందు చెల్లించి, కూలీలను వెనుక బెడుతున్నారని తెలిపారు, గతంలో 20 శాతం సమ్మర్ ఎలవెన్సులు ఇచ్చే వారని ఇప్పుడు పూర్తిగా కోత పెట్టారని తెలిపారు, మేడికల్ కిట్టులు తట్టా గునపాపం టెంట్లు వంటి వాటికి కోత పెట్టారని తెలిపారు వెంటనే ఈసంవత్సరం సమ్మర్ ఎలవెన్సు 30 శాతం ఇవ్వాలని మేడికల్ కిట్టులు టెంట్లు తట్టా గునపాపం పారకు మంచి నీళ్ళకు డబ్బులు ఇవ్వాలని ప్రతి కుటుంబానికి రెండు వందలు రోజులు పని ఆరు వందలు కూలీ ఇవ్వాలని ట్రావిలింగ్ ఎలవెన్సు ఇవ్వాలని డిమాండ్ చేసారు ఈ సమస్యలు పరిష్కారం కోరకు ఈనెల 12 న ఛలో విజయవాడ కార్యక్రమం చేపాట్టి నెహ్రూ చౌకవద్ద పెద్ద ఎత్తున అందోళన చేస్తామని వెంకన్న స్పష్టం చేశారు ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# వైభవంగా అభయాంజనేయ తీర్థ మహోత్సవం



కె.కోటపాడు, (విశాఖ సమాచారమ్):- అనకాపల్లి జిల్లా కే కోటపాడు మండలం కింతాడ పంచాయతీ శివారు రామచంద్రపురం గ్రామంలో అత్యంత వైభవంగా శ్రీ అభయాంజనేయ తీర్థ మహోత్సవం ఘనంగా జరిపారు. భక్తులు ఉదయం నుంచి ఆలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు, మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన జరిపారు. శ్రీ రావాలమ్మ కన్స్ట్రక్షన్స్ యజమాని, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్, కింతాడ గ్రామ కమిటీ అధ్యక్షులు కన్నూరు సూర్య నారాయణ (కె ఎస్ ఎన్) ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమాల్లో కన్నూరు సూర్యనారాయణ, పారుపల్లి రాంబాబు, కూండ్రపు గంగు నాయుడు, కొండ్రపు రమణ, బాదిరెడ్డి ఈశ్వరరావు, ముర్రు ఈశ్వరరావు (ఎల్ఐసి) బత్తి నాగం నాయుడు, యూత్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపవర్మెంట్‌పై సంతకాల సేకరణ

## కొవ్వొత్తులతో ర్యాలీ




జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఉమెన్ ఎంపవర్మెంట్ గూర్చి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, ఇతర జిల్లా అధికారులు సంతకాలు చేశారు. అదేవిధంగా సాయంత్రం స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల నుండి కలెక్టర్ ఆఫీస్ జంక్షన్ వరకు ఐసిడిఎస్ పీడీ సూర్యలక్ష్మి ఆధ్వర్యంలో సిడిపిఓలు సూపర్వైజర్లు బాలికలు కలిసి ఉమెన్ ఎంపవర్మెంట్ పై క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.

## మహారాష్ట్ర మంత్రి ధనంజయ్ రాజీనామా



**బీడ్ :** బీడ్ సర్పంచ్ హత్య కేసులో ఆరోపణల నేపథ్యంలో ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ధనంజయ్ ముండే తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. మహారాష్ట్రలోని బీడ్ జిల్లాలో సర్పంచ్ దారుణ హత్య వ్యవహారం రాజకీయ ప్రకంపనలు రేపుతోంది. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ధనంజయ్ ముండే తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. సర్పంచ్ సంతోష్ దేశ్‌ముఖ్ హత్య కేసులో ఆయనపై ఆరోపణలు రావడంతో మంత్రి పదవికి రాజీనామా చేయాలని ధనంజయ్ ముండేను సీఎం దేవేంద్ర ఫడణవీస్ ఆదేశించినట్లు సమాచారం. దీంతో ఆయన తన రాజీనామాను సమర్పించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై ఫడణవీస్ మాట్లాడుతూ ముండే రాజీనామాను తాను ఆమోదించి.. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు పంపానని మీడియాకు తెలిపారు.

ఎన్సీపీ అజిత్ పవార్ వర్గంలో కీలకనేత అయిన ధనంజయ్ ముండే సొంత జిల్లా బీడ్‌లో మసాజోగ్ గ్రామ సర్పంచి సంతోష్ దేశ్‌ముఖ్‌ను కిడ్నాప్ చేసి ఆ తర్వాత చిత్రహింసలకు గురిచేసి చంపిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ హత్యోదంతానికి సంబంధించిన కేసులో మంత్రి సన్నిహితుడు వాల్మీక్ కరాడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి రాజీనామా చేయాలని విపక్షాలు డిమాండ్ చేశాయి.

మరోవైపు, మంత్రి ధనంజయ్ ముండేకు గట్టి మద్దతు ఇస్తున్న ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్‌కు, మంత్రికి వ్యతిరేకంగా ఉన్న ఆధారాలను తాను సమర్పించినట్లు సామాజిక కార్యకర్త అంజలి దమానియా పేర్కొనడంతో మంత్రి రాజీనామా చేయాలన్న డిమాండ్లు మళ్లీ మొదలయ్యాయి. ఎన్సీపీ (శరద్ పవార్) కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుప్రియా సూలే సైతం ధనంజయ్ ముండే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఇటీవల ధనంజయ్ మాట్లాడుతూ.. తనను మంత్రి పదవికి రాజీనామా చేయాలని సీఎం దేవేంద్ర ఫడణవీస్ లేదా డిప్యూటీ సీఎం అజిత్ పవార్ చెప్తే వెంటనే రాజీనామా చేస్తానన్నారు.

# మహిళలకు 8 నుంచి కుట్టు శిక్షణ

● ఏపీవ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో కేంద్రాలు ● 90 రోజుల పాటు టైలరింగ్ లో శిక్షణ.. ● అనంతరం కుట్టు మిషన్ల పంపిణీ ● మంత్రి సవిత

**అమరావతి, (విశాఖ సమాచారమ్):-** మహిళలకు ఆర్థిక మేలు కలిగేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. టైలరింగ్ లో మహిళలకు శిక్షణ అందజేసి, వారికి కుట్టు మిషన్లు ఉచితంగా అందజేయనుంది. టైలరింగ్ లో శిక్షణ అందజేసి, ఉచితంగా కుట్టుమిషన్లు ఇవ్వాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారు. స్వయం ఉపాధి పథకాల్లోనూ మహిళలకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. ఇంటి పట్టున ఉండే మహిళలకు ఆర్థిక భరోసా కలిగేలా టైలరింగ్ లో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ నెల ఎనిమిదో తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా లబ్ధిదారులకు బీసీ సంక్షేమ శాఖ అధ్వర్యలో ఈ శిక్షణా కేంద్రాలు ప్రారంభంకానున్నాయి.



**1,02,832 మహిళా లబ్ధిదారుల ఎంపిక**

రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజక వర్గాల్లోనూ బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సామాజిక వర్గానికి చెందిన 1,02,832 మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లు అందజేయాలని సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రూ.255 కోట్లను ప్రభుత్వం వెచ్చిస్తోంది. బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా 46,044 మందికి, ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గానికి చెందిన 45,772 మందికి, కాపు కార్పొరేషన్ ద్వారా అదే సామాజిక వర్గానికి చెందిన 11,016 మందిని ఎంపిక చేయనున్నారు. ఇప్పటికే లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం చివరి దశకు చేరుకుంది.

**90 రోజుల పాటు శిక్షణ**

మహిళలకు భవిష్యత్తుపై భరోసా లభించేలా టైలరింగ్ లో శిక్షణ ఇవ్వాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. 90 రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగనుంది. తూతూ మంత్రంగా కాకుండా టైలరింగ్ లో నిష్ణాతులైన వారితో మహిళలకు శిక్షణివ్వనున్నారు. నేటి అభిరుచులకు అనుగుణంగా దుస్తుల తయారీలో ఈ శిక్షణ కొనసాగనుంది.

**మహిళా సంక్షేమానికి ప్రాధాన్యం**

సమాజాభివృద్ధిలో మహిళల పాత్రే కీలకమని నమ్మిన వ్యక్తి సీఎం చంద్రబాబునాయుడు అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చిల్లర దుకాణాలు, కుట్టు శిక్షణ, అగరబత్తీలు, పామాయిల్ తదితర చిన్నపాటి వ్యాపారాల వైపు నడిపిస్తూనే... ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కొండపల్లి బొమ్మలు, మంగళగిరి, ధర్మవరం చీరలు, పూతరేకులు, చెక్క బొమ్మలు, పిల్లల ఆట బొమ్మల తయారీలో భాగస్వాములను చేస్తోందన్నారు. దీనిలో భాగంగా ఈ నెల ఎనిమిదో తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1,02,832 మహిళలకు టైలరింగ్ శిక్షణ అందజేసి, కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నామన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సీఎం చంద్రబాబు నాయుడు లక్షసాధనలో భాగంగా తమవంతు సంపద సృష్టిలో భాగస్వాములు కావాలని మంత్రి సవిత కోరారు.

## గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి



**సాలూరు, (విశాఖ సమాచారమ్):-** సాలూరు నియోజకవర్గం మక్కువ మండలం ఎంపీపీ స్కూల్ ఎస్ ఎన్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తాడంగి ప్రకాశం దొర గుండెపోటుతో మృతి చెందారు. ఆయన స్వస్థలం కొమరాడ మండలం కుమ్మరి గుంట గ్రామం. ఉద్యోగరీత్యా మొక్కువ మండలంలో పనిచేస్తూ బొబ్బిలిలో నివాసం ఉంటున్నారు. ఆయనకు గుండె నొప్పి రావడంతో బొబ్బిలిలో ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా ట్రీట్మెంట్ కు తీసుకుని వెళ్ళగా ఆయన అప్పటి చనిపోయారు అని వైద్య సిబ్బంది తెలియజేశారు. ఆయనకు తోటి ఉపాధ్యాయులు, మండల అధికారులు, విద్యాశాఖ అధికారులు, వారి కుటుంబ సభ్యులు ప్రగడ సానుభూతి తెలియజేస్తూ సంతాపం తెలియజేశారు.

# నేటి నుంచి తెలంగాణలో ఇంటర్ పరీక్షలు



**హైదరాబాద్ (విశాఖ సమాచారమ్):-** తెలంగాణలో మార్చి 5 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ వార్షిక పరీక్షలకు సంబంధించి హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ కోసం ఇంటర్ బోర్డు అధికారులు వెబ్‌సైట్‌లో ఉంచారు. తొలుత కళాశాలల లాగిన్‌లలో ఉంచిన అధికారులు.. తాజాగా ప్రథమ, ద్వితీయ ఇంటర్‌తో పాటు బ్రిడ్జి కోర్సు పరీక్షల హాల్‌టికెట్లను వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్‌కు అవకాశం కల్పించారు. విద్యార్థులు తమ రోల్ నంబర్/ఎస్ఎస్‌సీ హాల్‌టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేసి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**2 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి**

బుధవారం నుంచి ప్రారంభం కానున్న ప్రథమ ఇంటర్ పరీక్షలు 24తో ముగియనున్నాయి. అలాగే గురువారం నుంచి మొదలయ్యే ద్వితీయ ఇంటర్ పరీక్షలు 25వరకు జరుగుతాయి. ఈ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరుగుతాయి. ఈ ఏడాది దాదాపు 9 లక్షల మందికి పైగా విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాసే అవకాశం ఉంది.

తెలంగాణలో ఇంటర్మీడియట్ విద్యార్థులను 1, 2 నిమిషాలు ఆలస్యమైనా అనుమతిస్తాం

ఇంటర్ పరీక్షల్లో ప్రతిసారీ విధించే ఒక నిముషం ఆలస్యం నియమాన్ని ఈసారి కొంత సడలించారు.

పరీక్ష రాసే విద్యార్థులు ఉదయం 9 గంటల తర్వాత 1, 2 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన వారిని కూడా పరీక్షకు అనుమతిస్తామని ఇంటర్మీడియట్ బోర్డ్ స్పష్టం చేసింది.




## నేను ఆ 'సీత'గానే మిగిలిపోవాలి.. 'రామాయణ'లో ఆఫర్‌పై అలనాటి నటి



రామానంద్ సాగర్ రూపొందించిన 'రామాయణ్' సీరియల్‌లో సీతగా నటించి, ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు అలనాటి నటి దీపికా చిఖాలియా. రామాయణానికి సంబంధించిన ఏ ప్రాజెక్ట్ వచ్చినా ఈ సీరియల్‌లో వారు కచ్చితంగా గుర్తొస్తారు. త్వరలోనే బాలీవుడ్‌లో భారీస్థాయిలో 'రామాయణ' అనే సినిమా రానున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో పాత్ర అవకాశంపై తాజాగా దీపికా మాట్లాడుతూ తనకు ఆసక్తి లేదని తెలిపారు. అలాగే ఆసక్తి చూపకపోవడానికి గల కారణాన్ని వివరించారు.

"రామాయణ్' తర్వాత అదే కాన్సెప్ట్‌తో తెరకెక్కిన కొన్ని సీరియల్స్‌లో కౌసల్య పాత్ర కోసం మేకర్స్ నన్ను సంప్రదించారు. అంగీకరించాలో, లేదో తెలియక గందరగోళానికి గురయ్యాను. అప్పుడు నా సోదరుడు ఓ మాట చెప్పాడు. 'నిన్ను అందరూ సీతగా గుర్తుంచుకున్నారు. నువ్వు సీతగానే మిగిలిపోవాలి' అన్నాడు. ఆ మాటలు నా మనసును హత్తుకున్నాయి. 'రామాయణ్' సీరియల్ తర్వాత వచ్చినవి ఏవీ ఆ స్థాయిలో గుర్తింపు పొందలేదు. నేను కూడా నా ఇమేజ్‌ను అలాగే కొనసాగించాలని నిర్ణయించుకున్నాను" అని చెప్పారు.

"దేవతలకు సంబంధించిన పాత్రలు పోషించినప్పుడు ప్రేక్షకులు మనల్ని కూడా దేవతలుగానే గుర్తుంచుకుంటారు. అందుకే వారి మనసుల్లో నేను ఇప్పటికీ సీతగానే నిలిచిపోయాను. అలాంటప్పుడు ఆ గుర్తింపును కాపాడుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది. 35 ఏళ్లుగా అవకాశాల విషయంలో జాగ్రత్తగా ఉంటున్నా. ఇప్పుడు భారీ ప్రాజెక్ట్‌లో అవకాశం వస్తే మరో గుర్తింపు కోసం ఎందుకు ప్రయత్నిస్తాను?. ఇటీవల రెండు భారీ ఆఫర్లు తిరస్కరించాను. ఎప్పటికీ 'రామాయణ్' సీతగానే ఉంటాను. ఆ సీతగానే మిగిలిపోవాలి" అని చెప్పారు.

నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ ప్రతిష్ఠాత్మకంగా 'రామాయణ'ను తెరకెక్కిస్తున్నారు. ఇందులో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి కనిపించనున్నారు. రావణాసురుడి పాత్రలో యశ్ నటించనున్నారు. హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది.

# జీవీ ప్రకాశ్, దివ్యభారతి సమ్ థింగ్ సమ్ థింగ్

కింగ్ స్టన్'లో హీరోయిన్ గా దివ్యభారతి నటిస్తోంది. దివ్యభారతి తొలి చిత్రం లో కూడా జీవీ ప్రకాశ్ హీరో. అప్పటి నుంచే ఆమెకు జీవీ ప్రకాశ్ కు మధ్య సమ్ థింగ్ సమ్ థింగ్ నడుస్తోందని... వార్తలు వినవచ్చాయి

జీవీ ప్రకాష్ కుమార్. నిత్యం హెడ్ లైన్స్ లో నిలుస్తున్నాడు. ఓ వైపు మ్యూజిక్ డైరెక్టర్ గా బిజీగా సాగుతూనే... మరోవైపు హీరోగా వరుస సినిమాలు చేస్తున్నాడు. ఖాళీ లేనంత బిజీ షెడ్యూల్ లో కూడా వరుసగా వార్తల్లో నిలుస్తున్నాడు ఈ యంగ్ హీరో. అంతేకాదు..... సినిమాలతోనే కాదు లవ్ మ్యాటర్ తోనూ తెగ ఫేమస్ అవుతున్నాడు. ఏ ముహూర్తాన గత యేడాది విడాకుల ప్రకటన చేశాడో... అప్పటి నుంచి నెటిజన్ల ఫోకస్ అతగాడిపై పడింది. తను ఏం చేస్తున్నా..లెన్స్ వేసి మరీ వెతుకున్నారు.

'రాబిన్ హుడ్'కు మ్యూజిక్ అందించిన జీవీ ప్రకాష్ హీరోగా నటించిన 'కింగ్స్టన్' ఆడియెన్స్ ముందుకు రానుంది. ఇప్పటి వరకు హీరోగా పలు సినిమాలు చేస్తున్నప్పటికీ గ్రాండ్ సక్సెస్ ను రుచి చూడలేకపోతున్నాడు జీవీ ప్రకాశ్. 'కింగ్ స్టన్' అతనికి నటుడిగా 25వ చిత్రం. దీంతో ఎలాగైనా సాలిడ్ హిట్ ను కొట్టాలని ఫిక్స్ అయ్యాడు. అందులో భాగంగా ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచి మీడియా ఇంటరాక్షన్ లో యాక్టివ్ గా ఉంటున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ యంగ్ హీరో తనపై వస్తున్న రూమర్లకు చెక్ పెట్టే ప్రయత్నం చేశాడు.

'కింగ్ స్టన్'లో హీరోయిన్ గా దివ్యభారతినటిస్తోంది. దివ్యభారతి తొలి చిత్రం లో కూడా జీవీ ప్రకాశ్ హీరో. అప్పటి నుంచే ఆమెకు జీవీ ప్రకాశ్ కు మధ్య సమ్ థింగ్ సమ్ థింగ్ నడుస్తోందని వార్తలు వినవచ్చాయి. దివ్య భారతితో పీకల్లోతు ప్రేమలో ఉండటం వల్లే జీవీ.. తన భార్య, సింగర్ సైంధవికి విడాకులు ఇచ్చినట్లు తమిళ మీడియాలో పలు వార్తలు హల్ చల్ చేశాయి. గతంలో ఓ ఇంటర్వ్యూలో దివ్య భారతి దీనిపై క్లారిటీ ఇచ్చినప్పటికీ పుకార్లు మాత్రం ఆగ లేదు. తమ మధ్య ఎలాంటి రిలేషన్ లేదని... కలిసి నటిస్తే... ప్రేమ ఉందని అర్థం కాదని క్లారిటి ఇచ్చినా కొట్టిపారేశారు నెటిజన్లు.

తాజాగా కింగ్ స్టన్ ప్రమోషన్స్ లోనూ దివ్యభారతి గురించి జీవీ ప్రకాశ్ ను మీడియా ప్రశ్నించగా... సమాధానం చెప్పకుండా దాటవేయడంతో కొత్త అనుమానాలకు తెరతీసినట్లు అయింది. తమ మధ్య ఎలాంటి ప్రేమాయణం లేదని జీవీ చెప్పి ఉంటే పుకార్లకు చెక్ పడేది. కానీ... అన్సర్ చెప్పకుండా తప్పించుకోవడంతో ఇద్దరి మధ్య లవ్ మ్యాటర్ నడుస్తూనే ఉందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. విశేషం ఏమంటే... 2021లో జీవీ ప్రకాశ్ హీరోగా నటించిన 'బ్యాచిలర్' చిత్రంతోనే హీరోయిన్ గా పరిచయం అయిన దివ్యభారతి ఆ తర్వాత ఇప్పుడు 'కింగ్ స్టన్' ద్వారానే మరోసారి అదృష్టం పరీక్షించుకుంటోంది. అన్నట్టు తెలుగులోనూ సుడిగాలి సుధీర్ 'గోట్' మూవీలో ఈ అమ్మడు నటిస్తోంది. మరి ఆ సినిమా విడుదల సమయంలో అయినా... తన లవ్ మేటర్ పై దివ్య భారతి క్లారిటీ ఇస్తుందేమో చూద్దాం.



# వారంతా బ్యాడ్ డైరెక్టర్స్.. నేను మార్పు తీసుకొద్దామనుకున్నా కానీ: ప్రశాంత్ నీల్

: ఏ రంగంలోనైనా అడుగుపెట్టిన కొత్తలో ఆ ఇండస్ట్రీ రూపు రేఖలే మార్చేయాలని చాలామంది అనుకుంటుంటారు. అప్పటికే పని చేస్తున్న వారికంటే తామే ప్రతిభావంతులమని ఫీలవుతారు. కొంత అనుభవం వచ్చిన అనంతరం వాస్తవాన్ని గ్రహిస్తారు. చిత్ర పరిశ్రమలోకి వచ్చిన కొత్తలో తానూ ఇలాంటి ఆలోచనలతోనే ఉన్నట్టు ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్ (%ూతీుంష్ట్రుఖత్ష్ర చీవవశ్రీ%) తెలిపారు. అక్కినేని అమల (%ూనెనెఱఅవఅఱ ూమ్ఖుశ్రీఖు%)తో కలిసి పాల్గొన్న ఓ కార్యక్రమంలో కెరీర్ ప్రారంభ రోజులు గుర్తుచేసుకున్నారు.



"సినిమా చూడడం తేలికైన వ్యవహారం. కానీ, తెరకెక్కించడం కష్టం. నా విషయానికొస్తే.. 2014లో నేను తీసిన తొలి చిత్రం 'ఉగ్రం'. దాని షూటింగ్ ప్రారంభంకాక ముందు.. 'ఇప్పటి వరకూ సినిమాలు తెరకెక్కించిన వారంతా బ్యాడ్ డైరెక్టర్స్ (నవ్వుతూ). ఇండస్ట్రీలో మనమే మార్పు తీసుకురావాలి' అని అనుకునేవాడిని. కానీ, మూవీ మేకింగ్ ఎంత కష్టమో కొంత భాగం చిత్రీకరణ పూర్తయ్యాక అర్థమైంది. ఈ సినిమా 10 మంది చూసినా చాలు అని అనిపించింది. ఫిల్మ్ మేకింగ్ టెన్నిస్‌లాంటిది కాదు క్రికెట్‌లాంటిది. బృందంతో కలిసి పని చేయాలి. టీమ్ వర్క్ ఉంటేనే మంచి విజయం అందుకుంటామనే విషయాన్ని త్వరగానే గ్రహించా" అని తెలిపారు.

దర్శకులుగా మారాలనుకునేవారికి ప్రశాంత్ ఓ సలహా ఇచ్చారు. క్రియేటివిటీ కోణంలో కాకుండా ప్రాక్టికల్ నాలెడ్జ్ కోసం ఏ దర్శకుడి వద్దైనా పని చేయమని చెప్పారు. అప్పుడే మూవీ మేకింగ్ పరంగా ఏం చేయకూడదో తెలుస్తుందని పేర్కొన్నారు. తాను మాత్రం చేసిన తప్పుల నుంచే పాఠాలు నేర్చుకున్నానని తెలిపారు. అనుకున్నంత స్థాయిలో ప్రదర్శితమవ్వని 'ఉగ్రం' అనుభవం.. తన తదుపరి పాన్ ఇండియా చిత్రాల మేకింగ్‌కు బాగా ఉపయోగపడిందన్నారు.

'కేజీయఫ్ 1'తో ప్రశాంత్ నీల్ జాతీయ స్థాయిలో క్రేజ్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. దాని సీక్వెల్ 'కేజీయఫ్ 2', 'సలార్ 1'తో వరుస విజయాలు అందుకున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ హీరోగా ఓ సినిమా తెరకెక్కిస్తున్నారు.

# రూ. 12.13 కోట్లతో రాయనపాడు రైల్వే స్టేషన్ అభివృద్ధి



నెల్లూరు, (విశాఖ సమాచారమ్):- ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దార్శనికతతో, భారతీయ రైల్వేలు రైల్వే స్టేషన్లను భారీ స్థాయిలో ఆధునీకరిస్తున్నాయి. "అమృత్ భారత్ స్టేషన్ పథకం" (ఏ. బి. ఎస్. ఎస్. ) కింద, దక్షిణ మధ్య రైల్వే సేవలందిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 53 రైల్వే స్టేషన్లను రూ. 2,611 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి చేస్తున్నారు, ఆధునిక సౌకర్యాలను ప్రయాణీకులకు అందించడానికి మరియు వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి. ఆగస్టు 2023 మరియు ఫిబ్రవరి 2024 లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శంకుస్థాపన చేసినప్పుడు ఈ మిషన్‌కు గొప్ప విశిష్టత లభించింది.

తిరుపతి, నెల్లూరు రైల్వే స్టేషన్ల ప్రధాన పునరాభివృద్ధి పనులు కూడా చేపట్టారు. పనులు వేగంగా జరుగుతున్నాయి, దీనితో పాటు, తిరుచానూరు రైల్వే స్టేషన్‌ను నిరంతరం పెరుగుతున్న యాత్రికుల రద్దీని తగ్గించడానికి క్రాసింగ్ స్టేషన్‌గా అభివృద్ధి చేస్తున్నారు. రైలు వినియోగదారులు సౌకర్యవంతమైన, అనుకూలమైన రైలు ప్రయాణాన్ని అందించేందుకు ప్రయాణీకులకు సకల సౌకర్యాల ఏర్పాటుతో స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నారు.

విజయవాడ డివిజన్‌లోని రాయనపాడు (ఆర్. వై . పి. ) రైల్వే స్టేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని 53 రైల్వే స్టేషన్లలో ఒకటి. దీనిని రూ. 12.13 కోట్ల వ్యయంతో "అమృత్ భారత్ స్టేషన్ పథకం" కింద పునరాభివృద్ధి చేస్తున్నారు. రాయనపాడు జంక్షన్ స్టేషన్ మూడు ప్లాట్‌ఫామ్‌లతో కూడిన 'ఎన్. ఎస్. జి -5' కేటగిరీ రైల్వే స్టేషన్. విజయవాడ జంక్షన్ సమీపంలో 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ స్టేషన్‌లో మొత్తం 20 రైళ్లు ఆగుతాయి. రాయనపాడు రైల్వే స్టేషన్ చెన్నై - బలహర్షా - నాగ్‌పూర్ - న్యూఢిల్లీ లైన్‌లోని గ్రాండ్ ట్రంక్ మార్గంలో ఉండి దక్షిణ తీర ప్రాంతంలో అత్యంత రద్దీగా ఉండే లైన్లలో ఒకటి. ఈ స్టేషన్‌ను విజయవాడ బైపాస్ స్టేషన్ అని కూడా పిలుస్తారు. నాగ్‌పూర్, సికింద్రాబాద్ (వరంగల్ మీదుగా) నుండి విశాఖపట్నం, భువనేశ్వర్, కోల్‌కతా వైపు వెళ్లే అనేక రైళ్లు విజయవాడ రైల్వే స్టేషన్‌కు వెళ్ళకుండా రాయనపాడు గుండా వెళ్లడం వల్ల ఈ స్టేషన్ ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ స్టేషన్ ప్రశాంతమైన పరిసరాలకు మరియు అనేక చారిత్రక మరియు మతపరమైన ప్రదేశాలకు సమీపంలో ఉండటం వల్ల ప్రసిద్ధి చెందింది.

**అభివృద్ధి పనులు ఇలా...**

ట్రాఫిక్ రద్దీని లేదా రాకపోకలను మెరుగుపరచడం, స్టేషన్ బాహ్య ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్దడం

ప్రవేశ వరండా ఏర్పాటు

దివ్యాంగ్లకు అనుకూలమైన టాయిలెట్

స్టేషన్ భవనంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు

ఏ. సి. వెయిటింగ్ హాల్ ఏర్పాటు

పార్కింగ్ ప్రాంతాన్ని ఏర్పాటు

ప్లాట్‌ఫామ్ ఉపరితలాన్ని మెరుగుపరచడం

ప్లాట్‌ఫామ్ షెల్టర్ ఏర్పాటు

**పూర్తయిన పనులు:**

ప్లాట్‌ఫామ్ ఉపరితలం, కవర్ ఓవర్ ప్లాట్‌ఫామ్ షెల్టర్లు, వెయిటింగ్ హాల్, మాడ్యులర్ టాయిలెట్, ముఖభాగం, సర్క్యులేటింగ్ ఏరియా, లిఫ్ట్‌ల పనులు మొదలైన వాటితో సహా 58 శాతం భౌతిక పనులు పూర్తయ్యాయి. ఈ ఏడాది చివరి నాటికి మొత్తం ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం విజయవంతం

● విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో సంబరాలు.. ● పాల్గొన్న జిల్లా, సిటీ వైడ్ వెంకటేష్ & రానా ఫాన్స్, ● గౌరవ సలహాదారుడు గంట్ల శ్రీను బాబు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- సంక్రాంతికి వస్తున్నాం చిత్రం విజయవంతంగా 50 రోజుల ప్రదర్శించి, 300 కోట్లకు పైగా గ్రాస్ కలక్షన్స్ రికార్డు సృష్టించిన సందర్భంగా సంబరాలు జరుపుకుంటున్న తరుణంలో సంబరాలు వివరాలు వెల్లడించేందుకు జిల్లా, సిటీ వైడ్ వెంకటేష్ & రానా ఫాన్స్, విశాఖపట్నం ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం డాబాగార్డెన్స్ వి జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా ముఖ్య అతిథులు శ్రీ వెంకటేశ్వర ఫిలిమ్స్ మేనేజర్ విజయ భాస్కర్, సురేష్ ఫిలిమ్స్ మేనేజర్ వేణు బాబు, వెంకటేష్ బాబు, రానా బాబు ఫ్యాన్స్ గౌరవ సలహాదారుడు గంట్ల శీను బాబు, వెంకటేష్ బాబు మరియు రానా ఫ్యాన్స్ నిర్వాహకులు అర్జీ శంకరరావు, తదితరులు పాల్గొని ముందుగా కేక్ భారీ కేక ని కట్ చేసి అందరికీ వితరణ చేశారు ఈ సందర్భంగా 50 రోజులు సినిమా విజయోత్సవం పురస్కరించుకొని లీలామహల్ థియేటర్ సిబ్బందికి నిత్యవసర వస్తువులు పంపిణీ ముఖ్య అతిథుల చేతుల మీదుగా చేశారు. ఈ సందర్భంగా అతిథులు ముఖ్య అతిథులు కార్యక్రమాన్ని నిర్దేశించి మాట్లాడుతూ సంక్రాంతికి వస్తున్నాం చిత్రము జనవరి నెలలో సంక్రాంతి పండుగ సమయంలో విడుదలైన తెలుగు సినిమా. దిల్‌రాజు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై శిరీష్ నిర్మించిన ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారని,వెంకటేశ్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రల్లో నటించరని, ఈ సినిమా టీజర్‌ను, ట్రైలర్‌ను విడుదల చేసి, సినిమాను ప్రపంచవ్యాప్తంగా 2025 జనవరి 14న థియేటర్‌లలో విడుదల చేశారని,సంక్రాంతికి వస్తున్నాం సినిమా విడుదలైన మూడు రోజుల్లోనే 100 కోట్ల క్లబ్ లో చేరి, 17 రోజులలోనే రూ.303 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను వాసులు చేసిందన్నారు.కార్యక్రములో పిల్లి శంకర రావు, కృష్ణ ఏఎన్ఆర్, మోహన్ బాబు సంఘాల నాయకులు మన్యాల శ్రీను వాసు, గణేష్ దిబ్బ సంకర రావు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రత మనందరి బాధ్యత

## సీబీసీ అదనపు డైరెక్టర్ జనరల్ రాజీందర్ చౌదరి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- జాతీయ భద్రతా దినోత్సవాన్ని పురస్కరించుకుని, విశాఖపట్నంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సి బి సి) విభాగం, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (విశాఖపట్నం) సంయుక్తంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాయి. భద్రతా చర్యలపై అవగాహన పెంపొందించడం, ప్రజల్లో భద్రతా సంస్కృతిని బలపరచడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.

ఈ సందర్భంగా సిబిసి అదనపు డైరెక్టర్ జనరల్ రాజీందర్ చౌదరి, భద్రతా చర్యల ప్రాముఖ్యతను వివరించారు. "భద్రత అనేది కేవలం నిబంధన కాదు - అది మనందరి బాధ్యత. జాతీయ భద్రతా దినోత్సవం మనకు భద్రతా చర్యలను పాటించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుంది. నిరంతర విద్య, కట్టుబాటు ద్వారా ప్రమాదాలను తగ్గించి ప్రాణాలను రక్షించుకోవచ్చు," అని అన్నారు.

రాబోయే వేవ్స్- 2025 సమ్మిట్ లో భాగంగా జరుగుతున్న ఆన్‌లైన్ చాలెంజ్‌లలో విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎన్ఐఎస్ఎఫ్ జనరల్ మేనేజర్, పరాక్రమ అవార్డు గ్రహీత డా. జి. పి. ఆర్. కృష్ణ భద్రతా చర్యల ప్రాముఖ్యత, అవగాహన సృష్టించడం, రోజువారీ జీవితంలో భద్రతా నిబంధనలను అమలు చేయడం ఎంత కీలకమో వివరించారు.

కార్యక్రమంలో "ఒక మొక్క - తల్లి పేరుతో" అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించగా, 200 మందికి పైగా పాలిటెక్నిక్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

అంతేకాక, ఎన్ఐఎస్ఎఫ్ నిపుణులు అగ్ని ప్రమాదాల నివారణ, అగ్నిమాపక పరికరాల వినియోగం, సిపిఆర్ పద్ధతులపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించి, విద్యార్థులకు అత్యవసర జీవితరక్షణ నైపుణ్యాలను అందించారు. సీబీసీ గీత-నాటక విభాగం కళాకారులు భద్రతా అవగాహన పెంచే తెలుగు పాటలను ప్రదర్శించారు.

పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ "ఒక మొక్క - తల్లి పేరుతో" కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటడం జరిగింది.

కార్యక్రమం చివర్లో పోటీల విజేతలను సన్మానించడంతో పాటు, విశిష్ట అతిథులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీబీసీ విశాఖపట్నం ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీ శ్రీరామ మూర్తి కండాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డా. కె. నారాయణ రావు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ విజయవంతమైన కార్యక్రమం భద్రతా అవగాహన ప్రాముఖ్యతను తెలియజేస్తూ, సురక్షిత వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించడాన్ని ప్రోత్సహించింది.

# చమురు సంస్థల్లో కొలువులు కో కొల్లలు

29.4 మిలియన్ మెట్రిక్ టన్నుల ముడి చమురు (క్రూడాయిల్)నూ, 36.4 బిలియన్ క్యూబిక్ మీటర్ల సహజవాయువు (నేచురల్ గ్యాస్)నూ ఉత్పత్తి చేస్తోంది.. ఆయిల్, నేచురల్ గ్యాస్ పరిశ్రమ. దిగుమతుల్ని కొంతమేర తగ్గిస్తూ విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేస్తున్న ఈ రంగంలో భారీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలున్నాయి! ముఖ్యమైన పనిమీద బయల్దేరుతుంటే... అప్పుడు గుర్తొస్తుంది కారులోనో... ద్విచక్ర వాహనంలోనో పెట్రోలు తక్కువ ఉందని... వెంటనే దగ్గర్లో ఉన్న పెట్రోల్ బంకుకు దారితీస్తాం. ఇంట్లో వంట జరుగుతుంటే హఠాత్తుగా గ్యాస్ సిలిండర్ ఖాళీ అవుతుంది. అప్పుడు అదనపు సిలిండర్ కోసం చూస్తాం. ఈ రెండు సందర్భాలూ నిత్యజీవితంలో తటస్థపడుతూనే ఉంటాయి. వెంటనే కారులో కాస్త పెట్రోలు పోయించుకోవడం, వంటకు మరో సిలెండర్ బిగించడంతో ఆపై పెద్దగా ఆలోచించం గానీ... ఈ రెండింటి వెనుక దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలుస్తూ పాతిక లక్షలమందికి పైగా ఉపాధినిస్తున్న భారీ పరిశ్రమ ఉంది!

సముద్ర గర్భాలను శోధించి ఆధునిక జీవితానికి మూలాధారమైన చమురు, సహజవాయువుల్ని వెలికి తీస్తున్న కంపెనీలు- పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్ (పీఎస్‌యూ)లు. భూగర్భ పొరలనుంచి ముడిచమురును వెలికి తీసి శుద్ధి చేసి వినియోగదారులకు అందించే కంపెనీలు దేశంలో 300కి పైగానే ఉన్నాయి. వాటిలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐ.ఒ.సి.), ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీ (ఒ.ఎన్.జి.సి.), హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్.పి.సి.ఎల్.), భారత్ పెట్రోలియం (బి.పి.), గెయిల్, రిలయన్స్ లాంటి మనకు బాగా తెలిసిన కంపెనీలు. వీటన్నిటి కృషి ఫలితంగా మరో రెండేళ్లలో చమురు, గ్యాస్ ఉత్పత్తిలో మనం పతాకస్థాయికి చేరబోతున్నామని నిపుణుల అంచనా. నేడు ఆసియా ఖండంలోనే రెండో అతిపెద్ద చమురు శుద్ధి దేశంగా భారత్ అవతరించింది.

**నాలుగు దశలు**

ఉత్పత్తి ప్రక్రియ ఎంత సంక్లిష్టంగా ఉంటే అంతగా, సాంకేతిక పరిజ్ఞానం, మానవ వనరుల అవసరం ఉంటుంది. ఉత్పత్తి ప్రక్రియ ఎంత సుదీర్ఘంగా ఉంటే అంతగా ఉద్యోగుల ఊతం అవసరమవుతుంది. చమురు శుద్ధి రంగం అందుకు అవకాశం కల్పిస్తోంది.

**రిగ్గింగ్:** సాగర జలాల అట్టడుగున, భూగర్భ పొరల్లో నిక్షిప్తమైవున్న ముడి చమురు, సహజవాయువులను వెలికి



తీయడం ఒక దశ.

**రిఫైనరీ:** ఇలా వచ్చిన క్రూడాయిల్‌ను సమీపంలోని రిఫైనరీకి తరలించి శుద్ధిచేసి వినియోగానికి అవసరమయ్యే డీజిల్, పెట్రోల్, ఎల్.పి.జి. (వంట గ్యాస్), లూబ్రికెంట్, టర్బైన్ ఆయిల్, నాఫ్తా వంటి వివిధ ఉత్పత్తులుగా మార్చడం మరో దశ.

**పంపిణీ వ్యవస్థ:** భూగర్భం నుంచి తీసిన చమురును రిఫైనరీకీ, ఆపై వివిధ ఆయిల్ ఉత్పత్తులను వినియోగదారులకూ చేర్చేందుకు దోహదపడే పంపిణీ వ్యవస్థ మూడో దశ.

**పాలన వ్యవస్థ:** ముడి చమురు నిల్వల గుర్తింపు నుంచి ఉత్పత్తి, శుద్ధి, పంపిణీ, అమ్మకాలు, ప్రచారం వంటి వివిధ దశలు, విభాగాల నిర్వహణ నాలుగో దశ.

ఇంతగా ఇన్ని దశలను పరిశీలించడం, అర్థం చేసుకోవడం ఎందుకంటే ప్రతి దశ గమనానికీ అపారమైన మానవ వనరులు (విభిన్న విద్యా నేపథ్యాలు, నైపుణ్యాలు ఉన్న సిబ్బంది) అవసరం.

**మూడు మార్గాల్లో ప్రవేశం**

ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్‌ల ద్వారా ఆయిల్ కంపెనీల్లో ప్రవేశించవచ్చు.

**ప్రాజెక్ట్ ఇంజినీరింగ్:** కంపెనీకి సరఫరాదారులు, వినియోగదారులకు మధ్య సమన్వయకర్తగా వ్యవహరిస్తూ సంస్థ అప్పగించిన ప్రాజెక్టు లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయగలగాలి. ఇన్‌స్ట్రుమెంటేషన్, కంట్రోల్ ఇంజినీర్, మిషనరీ, కంట్రోల్ సిస్టమ్స్‌ను నెలకొల్పి, నిర్వహించడం, పర్యవేక్షించడం లాంటి బాధ్యతలుంటాయి. ఈ విభాగంలో ఇంజినీరింగ్‌తో పాటు కొన్ని స్పెషలైజేషన్స్ చేసినవారికి ఎంట్రీ స్థాయి ఉద్యోగాలుంటాయి.

**ఆపరేషన్స్:** ఈ విభాగంలో ఎక్కువ కొలువులుంటాయి. ఎక్కువభాగం సాంకేతికపరమైనవే. ఎక్విప్‌మెంట్ ఆపరేటర్, రిగ్ ఆపరేటర్, ఫ్లోర్ హ్యాండ్, డ్రిల్ హ్యాండ్, పైప్‌లైన్ టెక్నీషియన్, ఆయిల్ ఫీల్డ్ సర్వీస్ ఆపరేటర్ లాంటి సాంకేతిక పరమైన నైపుణ్యం గలవారికి అవకాశాలుంటాయి.

**మేనేజ్‌మెంట్:** ఈ విభాగంలో నిర్వహణ పరమైన పొజిషన్లు ఉంటాయి. ఎం.బి.ఎ., కొన్ని ప్రత్యేక సబ్జెక్టులు అధ్యయనం చేసిన యువతకు అవకాశాలు వేర్వేరు పొజిషన్లు ఉంటాయి. ఆపరేషన్స్ మేనేజర్, ప్రాజెక్టు మేనేజర్, కమర్షియల్ మేనేజర్, డ్రిల్లింగ్ మేనేజర్, సప్లయి చెయిన్ మేనేజర్ వంటి వివిధ హోదాల్లో ఫ్రెషర్స్‌కు ఎంట్రీ స్థాయి అవకాశాలుంటాయి.

పెట్రోల్‌ను విక్రయించే కంపెనీల్లో రిగ్గింగ్ నుంచి మార్కెటింగ్ వరకూ ఖాళీల భర్తీకి పి.ఎస్.యు.లు ఎప్పటికప్పుడు ఉద్యోగ ప్రకటనలు చేస్తుంటాయి. సకాలంలో స్పందిస్తే బంగారు భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చు.

**ఉచిత శిక్షణ, ప్లేస్‌మెంట్**

నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు అనుబంధంగా ప్రభుత్వ రంగ దిగ్గజ ఆయిల్ కంపెనీలు దేశవ్యాప్తంగా స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్లు నెలకొల్పాయి. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణ అందిస్తూ, వెంటనే ప్లేస్‌మెంట్స్‌కి అవకాశం కల్పిస్తున్నాయి.

ఆయిల్ కంపెనీ హెచ్.పి.సి.ఎల్. విశాఖపట్టణంలో స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా దాదాపు 80 రకాల ఉద్యోగ నైపుణ్యాలకు శిక్షణ అందిస్తూ ప్లేస్‌మెంట్ కల్పిస్తోంది. వైజాగ్ ఆర్.టి.సి. కాంప్లెక్స్ వద్ద విశాలమైన తరగతి గదులు, నిష్ణాతులైన ఫ్యాకల్టీ, ప్రాక్టికల్ క్లాసులతో శిక్షణ పరిశ్రమ అవసరాలకు సరితూగేలా ఉండటంతో ప్లేస్‌మెంట్లు బాగున్నాయి.

ప్రస్తుతం హెచ్.పి.సి.ఎల్- స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఐదు కోర్సులకు నోటిఫికేషన్ విడుదల చేసింది.

ఇండస్ట్రియల్ వెల్డర్, పైప్ ఫిట్టర్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్, సోలార్ పి.వి. ఇన్‌స్టాలర్, ప్రొడక్షన్ మెషిన్ ఆపరేటర్.

మూడు నెలల శిక్షణ కాలవ్యవధి ఉన్న ఈ ఐదు కోర్సులకు ఐ.టి.ఐ., డిప్లొమా లేదా ఇంటర్, డిగ్రీ చేసి 18-27 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఈ కోర్సులో భాగంగా సబ్జెక్టు థియరీ, ప్రాక్టికల్ నైపుణ్యాలతోపాటు, కంప్యూటర్ ప్రాథమికాంశాలు, కమ్యూనికేషన్ ఇంగ్లిష్, ఇంటర్వ్యూ నైపుణ్యాలు నేర్పిస్తారు. కోర్సును విజయవంతంగా పూర్తిచేసిన వారందరికీ ప్లేస్‌మెంట్లు వచ్చే అవకాశం ఉంది. ఈ ప్రాంగణ నియామకాలు ఎస్.డి.ఐ. ఆవరణలో నిర్వహిస్తారు.

ఇంకేమైనా సందేహాలుంటే 'స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్, ద్వారకానగర్, ఆర్.టి.సి. కాంప్లెక్స్ వద్ద, విశాఖపట్టణం' చిరునామాను సంప్రదించవచ్చు.
















VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Office (Raghunath) : 7013785256, Arilova (D.Venkatesh) : 94937 77970.
Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Anakapalli (M.Krishna Rao) : 63023 75539, Chintapalli (Srinivas) : 94923 40861.
Bheemunipatnam (B.Appalareddy) : 98662 78981, Srikakulam (Ramarao) : 70321 98574, Pithaapuram (staalin) : 94912 23264,

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.